నవతెలంగాణ
నమ్మదగ్గ తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
సోమవారం | జనవరి 29, 2024 | www.navatelangana.com

పారిశుద్ధ్య కార్మికులను పర్మినెంట్ చేయాలి

నవతెలంగాణ- హన్వాడ



పారిశుద్ధ్య కార్మికులను మల్టీపర్పస్ వర్కర్స్ అనే విధానాన్ని రద్దుచేసి వెంటనే పర్మినెంట్ చేయాలని తెలం గాణ సర్వీస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీ నాగన్న అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో తెలంగాణ వ్యవ సా య వృత్తిదారుల యూనియన్ ఆధ్వర్యంలో నిర సన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ పరిశుద్ధ కార్మికులకు 9500 నుండి 25 వేలకు పెంచాలని వేతనాల కోసం ప్రత్యేక నిధిని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. పని గంటలు తగ్గించి రోజుకు ఎనిమిది గంటలు మాత్రమే పని నిర్ధారించాలన్నారు. కార్యక్రమంలో సర్వీస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ మెంబర్ ధర్నారం స్వాతి, కారోబార్ బాలకృష్ణయ్య ,వేపూరి రాములమ్మ, పెద్దదర్పల్లి బాలమణ, రంగయ, రాములు ,వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు

విద్యార్థులకు మెటీరియల్ పంపిణీ

నవ తెలంగాణ -
మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి



నాగర్ కర్నూల్ పట్టణంలో "తెనుగోళ్ల విద్యావ ంతుల వేదిక" అధ్యక్షులు డాక్టర్ పెబ్బేటి మల్లికార్జున్ ఆధ్వర్యంలో ఉచిత గురుకుల మెట రియల్ పంపిణి చేసి కోచింగ్ ప్రారం భించారు. జిల్లా నలుమూలల నుండి విద్యార్థులు ఈ కోచింగ్ లో పాల్గొన్నారు. మధ్యతరగతి, పేదవారికి చదువులు పెనుబారమవుతున్న సమయంలో గురుకుల విద్య ఎంతో ఉపయోగకరంగా ఉంటుంద న్నారు.ఈ కార్యక్రమంలో డిస్టిక్ ఫిషరీస్ సొసైటీ చైర్మన్ వాకిటి ఆంజనేయులు, బీసీటీఏ మండల అధ్యక్షుడు కనుకు రాములు,కొండమోని రాజు, పంచాయతీ సెక్రెటరీ బాలరాజు,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఓట్ల కోసమే కోట్ల రాజకీయాలు

- జాతీయ నాయకుల పేలుతున్న మాటల తూటాలు
- మీరు నమ్మిన రామ మందిరంలో ప్రమాణం చేద్దామంటూ సవాల్ చేసిన వంశీచంద్ రెడ్డి రెడ్డి
- సవాలుకు స్పందించని డీకే అరుణ
- ఎన్నికలు సమీపిస్తున్న కొద్ది మారుతున్న రాజకీయాలు



పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న కొద్ది మహబూబ్నగర్ రాజకీయాలు వేడెక్కుతున్నాయి. బిజెపి జాతీయ ఉపాధ్యక్షులు డీకే అరుణ కాంగ్రెస్ సిడబ్ల్యూసి నాయకులు వంశీ చంద్ రెడ్డి ల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. 2019లో జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ నుండి మహబూబ్ నగర్ ఎంపీగా పోటీ చేయడానికి బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ 15 కోట్లు అడిగిందని సీడబ్ల్యూసీ నాయకులు వంశీచంద్ రెడ్డి ఇటీవల పలు సందర్భాల్లో ఆరోపించారు. ఈ విషయాన్ని డీకే అరుణ ఖండించారు. నేను డబ్బులు తీసుకోలేదని ఏ దేవుడి దగ్గరైనా ప్రమాణం చేస్తానని నీవు సిద్ధమేనా అంటూ వంశీ చంద్ రెడ్డి పై సవాల్ విసిరారు. సవాల్ ను స్వీకరిస్తూ వంశీచంద్ రెడ్డి పట్టణంలోని రామాలయానికి రావాలని ప్రతి సవాల్ విసిరారు. ఆదివారం సవాల్ ను స్వీకరించి రామా లయానికి వంశి చంద్ రెడ్డి వచ్చినా డీకే అరుణ రాక పోవడం ఆమే మాటల్లో పస లేదని చెప్పడానికి డీకే అరుణ మాటలే నిదర్శనం అని ఆరోపణలు చేస్తున్నారు.ఇటీవల ఇద్దరి జాతీయ నాయకుల మాటలు సవాళ్లు ప్రతి సవాళ్ల గురించి నవతెలంగాణ ప్రత్యేక కథనం.

నవ తెలంగాణ -
మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

డీకే అరుణ 2019 కి ముందు కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా పనిచేశారు. ఎమ్మెల్యేగా మంత్రిగా పేరు ప్రఖ్యాతలు సంపాదించారు. 2019 ఎన్నికలలో కాంగ్రెస్ నుండి మహబూబ్ నగర్ పార్లమెంటు అభ్యర్థిగా పోటీ చేయడానికి కాంగ్రెస్ అధిష్టానం దగ్గర డీకే అరుణ రూ.15 కోట్లు అడిగినట్లు వంశీచంద్ రెడ్డి పలుమార్లు ఆరోపించారు. డబ్బులు అడిగినందుకే డీకే అరుణకు కాకుండా తనకు అవకాశం ఇచ్చారని వంశీచంద్ రెడ్డి ఆరోపించారు. పార్లమెంటు బరిలో ఉండి స్వల్ప ఓట్లతో ఓడపోయాను. అప్పుడు ఆమె కాంగ్రెస్సు వీడి బిజెపి కండువా కప్పు కున్నారు. అవసరాల కోసం పార్టీలు మార్చే నాయకులను ప్రజలు ఓడిస్తారని ఆయన చెబుతున్నారు.

రెండు రోజుల క్రితం సిడబ్ల్యూసి నాయకులు వంశీచంద్ రెడ్డి చేసిన విమర్శలను సవాల్గా స్వీకరించిన డీకే అరుణ ఏ రామాలయం దగ్గరైన ప్రమాణం చేస్తానని చెప్పారు. అయితే సిడబ్ల్యూసి నాయకులు వంశీచంద్ రెడ్డి మహబూబ్‌నగర్ పట్టణంలోని రామాలయం దగ్గర ఆది వారం ఉదయం 11 గంటలకు వస్తానని ధైర్యం ఉంటే మాజీ మంత్రి డీకే అరుణ రామాలయం దగ్గరకు వచ్చి నేను 15 కోట్లు డబ్బులు అడగలేదని ప్రమాణం చేయాలని సవాల్ విసిరారు. అయితే అన్నట్లుగానే వంశీచంద్రెడ్డి ఆదివారం రామాలయం దగ్గరికి 10:30కే చేరుకున్నారు. డీకే అరుణ రామాలయం దగ్గరికి రావడంలో విఫలమయ్యారు. వాస్తవంగా డబ్బులు డిమాండ్ చేయ కపోతే రామాలయం దగ్గరికి ఎందుకు రాలేదని కాంగ్రెస్ శ్రేణులు మండిపడుతున్నారు. కాంగ్రెస్ శ్రేణులు ఉదయం 9:30కే రామాలయం దగ్గరికి చేరుకొని అరుణ కోసం ఎదురుచూశారు. మీడియాతో పాటు రాష్ట్ర నాయకులు రావడంతో రామమందిరం అంత ఉద్రిక్తభరితంగా మారింది. తాను చేసిన సవాల్ ను వెనక్కి తీసుకుంటారా లేక తప్పయిందని ఒప్పుకుంటారా అని కాంగ్రెస్ శ్రేణులు నాయకులు నిలదీస్తున్నారు. ఇప్పుడు బిజెపిలో ఉండి ఎంపీగా పోటీ చేస్తానంటున్న డీకే అరుణ ఎన్ని కోట్లు డిమాండ్ చేస్తున్నారో చెప్పాలని వారు డిమాండ్ చేశారు.

డీకే అరుణ అర్హత కోల్పోయారు

ఏ విధంగా చూసినా డీకే అరుణ పార్లమెంటు బరిలో నిలబడే అవకాశం కోల్పోయారు. ముఖ్యంగా డీకే అరుణ 2023 లో జరిగిన ఎన్నికలలో గద్వాల నుండి బిజెపి అభ్యర్థిగా పోటీ చేసిన వ్యక్తికి కాకుండా తన మేనల్లుడు కృష్ణమోహన్ రెడ్డి గెలిచే విధంగా సహకరించినట్లు సమాచారం. నారాయణపేట నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన తమ్ముని కూతురు ప ర్ణికా రెడ్డి గెలిచేందుకు సహక రించారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ విషయం అధిష్టాన మొత్తం గమనిస్తే డీకే అరుణకు టికెట్ ఇచ్చే అవకాశాలు లేవు. శాంతికాముకుడు శాంతి కుమార్ కు అవకాశం ఇస్తే గెలుపు అవకాశాలుంటాయి.

రిక్కా టౌన్ షిప్ ప్రారంభం



బాలానగర్ : బాలానగర్ మండల పరిధిలోని పెద్దయిపల్లి శివారులో గల అయ్యప్ప టెంపుల్ సమీపంలో 22 ఎకరాల్లో వెంచర్ ఏర్పాటుచేసిన హర్షత్ విజయజి డైరెక్టర్ ఈ వెంచరును ఆదివారం యాంకర్ శ్రీముఖి ప్రారంభించారు. అనంతరం ఎండి మాట్లాడుతూ ఈ వెంచర్ జాతీయ రహదారి ప్రక్కన అయ్యప్ప దేవాలయం సమీపంలో 22 ఎకరాలలో వెంచర్ ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ప్లాట్లు సరసమైన ధరలకు అందించనున్నట్లు బ్రోచర్ ను రిలీ జ్ చేశారు. కొనుగోలు చేసేవారు నేరుగా వెంచర్ వద్దకు వచ్చి డబ్బులు చెల్లించి ప్లాట్లను బుకింగ్ చేసుకోవచ్చని కోరారు. ఈ వెంచర్ హైదరాబాద్. శంషా బాద్ ఎయిర్‌పోర్టుకు హైదరాబాద్ .బెంగుళూరు రహదారి సమీపంలో ఉందని అందరికీ సులభంగా ఉంటుందన్నారు. ఈ వెంచర్ల ప్రారంభించిన వారిలో రవి వర్మ ఐపిఎస్ మాజీ. మాజీ డిఎస్పి గోపాల్ రాజు. రిటైర్డ్ డిఎస్పి సాయి రెడ్డి గురుస్వామి .తోపాటు జిసిసి మాజీ చైర్మన్ వాల్యా నాయక్ . రాష్ట్ర గిరిజన నాయకులు లక్ష్మణ్ నాయక్. సర్పంచ్ ఇప్పనూరు శంకర్ మండల ఉపాధ్యక్షుడు వడ్ల వెంకట చారి. నేరళ్లపల్లి ఎంపీటీసీ లింగ నాయక్. నేర్లపల్లి సర్పంచ్ ఖలీల్. వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు మాజీ సర్పంచులు కొనుగోలు చేసేవారు హాజరయ్యారు.

తెలంగాణ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ సంఘ బలోపేతానికి కృషి చేయాలి



హన్వాడ : తెలంగాణ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ హన్వాడ మండల సమావేశం ఆదివారం ప్రెస్‌మీట్లో యూనియన్ గౌరవ అధ్యక్షులు పత్తిపురం బాలకృష్ణయ్య ప్రధాన కార్యదర్శి మేతర వెంకటయ్య ఆధ్వర్యంలో నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మహిళా కార్యదర్శి వెంకటేశ్వరమ్మ సంయుక్త కార్యదర్శి నాగన్న పాల్గొని మాట్లాడారు.. ఫిబ్రవరి రెండున ఉపాధి హామీ కూలీల దినో త్సవం ధరణి వెబ్సైట్ ద్వారా ప్రస్తుత భూ సమస్యలపై స్టడీ చేయాలని నిర్ణయించామన్నారు.రేషన్ కార్డులు, పెన్షన్లు, ఇండ్లు, ఇళ్ల స్థలాల సమస్యలు పరిష్కరి ంచాలన్నారు.కార్యక్రమంలో 15 గ్రామాల నుండి యూనియన్ సభ్యులు శంకరమ్మ, రాములు, రాములమ్మ రాకమమ్మ కీర్తి రవి, రావుల కిష్టయ్య యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

ప్రత్యేక సలహాదారులుగా మల్లు రవి ప్రమాణ స్వీకారం



బాలానగర్ : దేశ రాజధాని ఢిల్లీలో ఆదివారం మల్లు రవిప్రమాణ స్వీకారం మహోత్సవం లో పాల్గొని మల్లు రవి కి శుభాకాంక్షలు తెలిపిన పాలమూరు జిల్లా బాలానగర్ మండలానికి చెందిన ఓ బీసీ చైర్మన్ తిరుపతి శుభా కాంక్షలు తెలిపారు .కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, టీపీసీసీ ఉపా ధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ అనుముల రేవంత్ రెడ్డి దగ్గరి సన్నిహితులు పెద్దలు మల్లు రవి నేడు ఢిల్లీ లో ప్రభుత్వ ప్రత్యేక సలహా దారు పదవి లో ప్రమాణ స్వీకారం చెయ్యడం హాజరయ్యారు. తన రాజకీయ గురువు వెంటే ఢిల్లీ వెళ్లిన బాలానగర్ గ్రామ పెద్దలు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఓ బి సి మహబూబ్‌నగర్ జిల్లా చైర్మన్ .తిరుపతి ప్రమాణ స్వీకా రం మహోత్సవం లో పాల్గొని మల్లు రవి కి అభినందనలు తెలిపారు. బాలా నగర్ మండలం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శంకర్ నాయక్ పలువురు సీనియర్ కాంగ్రెస్ నాయకులు ప్రమాణ స్వీకారం హాజరైనట్లు తెలిపారు.

ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కారానికి కృషి

నవతెలంగాణ- మహమ్మదాబాద్



రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తుందని పరిగి ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి అన్నారు. పీఆర్టీయు తెలంగాణ సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన 2024 నూతన సంవత్సర క్యాలెండర్ ను. ఆదివారం మండలంలోని నంచర్ల గ్రామం లో పీఆర్టీయూ తెలంగాణ సంఘం సభ్యులతో కలిసి ఆవిష్కరి ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గత ప్రభుత్వ పాలనలో ఉపాధ్యాయులు ఎంతో సమస్యలు ఎదుర్కొన్నారు. ఉపాధ్యాయుల సమస్యలపై సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్సి మాజీ చైర్మన్ కమతం శ్రీనివాస్ రెడ్డి,డిసిసిఉపాధ్యక్షుడు మతం విష్ణువర్ధన్ రెడ్డి, ఎంపీడీవో శంకర్ నాయక్, పి ఆర్ టి యు తెలంగాణ జిల్లా అధ్యక్షుడు మరికంటి బాల రాజ్, జిల్లా ప్రధాన కార్యదర్శి విజయ భూషణ్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు రామచంద్ర రాథోడ్, దండెడు మండల అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి, ఉపాధ్యాయులు జె హరికృష్ణ పాల్గొన్నారు.

దశలవారీగా గ్రామాలన్ని అభివృద్ధి : ఎమ్మెల్యే

నవతెలంగాణ -మహమ్మదాబాద్



పరిగి నియోజకవర్గంలో దశలవారీగా అన్ని గ్రామాలను అభివృద్ధి చేసి తెలంగాణ రాష్ట్రంలో ఆదర్శ నియోజకవర్గం తీర్చిదిద్దుతానని పరిగి ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి అన్నారు.ఆదివారం మండలంలోని నంచర్ల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్మించిన నూతన భవనాన్ని ప్రారం భించారు. ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో వేసిన సీసీ రోడ్డును ప్రారంభించారు. సంగాయ పల్లిలో నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఐదు సంవత్సరాల కాలంలో కాంగ్రెస్ పాలనలో నియోజకవర్గంలో గ్రామాలను దశలవారుగా అభివృద్ధి పథంలో తీర్చిదిద్దామని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో ఆదర్శ వంతమైన పాలనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని గ్రామీణ ప్రాంతాలలోని కార్యకర్తలు ఒక తాటిపై ఉండి పల్లెలను అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కమతం శ్రీనివాస్ రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షులు కమతం విష్ణువర్ధన్ రెడ్డి,మాజీ ఎంపీపీ శాంతిరంగ్యా ,ఎంపీడీవో శంకర్ నాయక్,ఏ ఈ ముతిన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కేఎం నారాయణ,సర్పంచ్ అనసూయ, గిరిధర్ రెడ్డి, లక్ష్మీకాంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ప్రభుత్వ వినాశకరమైన అభివృద్ధి నిరోధక విధానాలపై ఉద్యమం : సీఐటీయూ

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ వినాశకరమైన అభివృద్ధి నిరోధక విధానాల వల్ల పెరుగుతున్న నిరుద్యోగ సమస్యలు పరిష్కరించాలని ఉద్యమం నిర్వహిస్తున్నట్లు సీఐటీయూ రాష్ట్ర కోశాధికారి వంగూరు రాములు తెలిపారు.ట్రేడ్ యూనియన్ల రైతు వ్యవసాయ కార్మిక సంఘాల ఉమ్మడి సమ్మె జిల్లా సదస్సు ఆదివారం జిల్లా కేంద్రంలోని ఇండస్ట్రియల్ లోని భవన నిర్మాణ కార్మిక సంఘం ఆఫీసులో ఉమ్మడి సమ్మె జిల్లా సదస్సు దిప్లా నాయక అధ్యక్షతన నిర్వహి ంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఐటీయూ రాష్ట్ర కోశాధికారి వంగూరు రాములు మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం వినా శకరమైన అభివృద్ధి నిరోధక విధానాలు చేపట్టిందని. గత పదేళ్లలో బిజెపి అవలంబించిన విధానాల వల్ల 50 శాతం నిరుద్యోగం పెరిగిందని, 20 శాతం కార్మికుల వేతనాలు పడిపోయాయని. దేశంలో అభద్రత విలయ తాండవం చేస్తుందని వారు అన్నారు. రైతాంగ వ్యవసాయ కూలీల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. కార్పొరేట్ మతోన్మాద విధానాలను ముందుకు తీసుకెళ్తూ పేదలు కష్టజీవులు కార్మికులను నిర్లక్ష్యం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ సంపదను బడా కార్పొరేట్లకు బడా పెట్టుబడిదారులకు దోచిపెట్టిందని వారు ఆరోపించారు. ప్రభుత్వ రంగ సంస్థలు సహజ వనరులను కార్పొరేట్లకు ఉచితంగా కట్టబెట్టిందన్నారు.ఫిబ్రవరి 16న జరిగే సమ్మెను జయప్రదానికై సకల కార్మికులు వ్యవసాయ కార్మికులు రైతులు పెద్ద ఎత్తున పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీఐటీ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి, సిఐటియు సీనియర్ నాయకులు కిల్లె గోపాల్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి రామ్మోహన్ ,ఐ ఎన్ టి యు సి నాయకులు శ్రీనివాసులు, టిఎన్టియుసి నాయకులు ధన్వాడ రాములు ,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కడియాల మోహన్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి లక్ష్మయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గోనెల రాములు వరద గాలెన్న, ఆనందు ,ఎర్ర శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

మహబూబ్‌నగర్ పార్లమెంటు స్థానాన్ని బీసీలకు కేటాయించాలి

నవతెలంగాణ- బాలానగర్



బీసీలు అంతా ఏకం కండి హక్కుల కోసం పోరా పోరాడుదాం రండి అఖిల భారత రజక జాతీయ అధ్యక్షుడు జద్చర్ల నడిమింటి శీనుఅన్నారు .ఆదివారం ఆయన బాలానగర్ మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మహబూబ్‌నగర్ జిల్లా పార్లమెంటు స్థానాన్ని బీసీ బీసీలకు కేటాయించాలన్నారు. 13 సార్లు పార్లమెంట్ ఎన్నికలు జరిగినప్పటికీ అగ్రకులాల వారికే కేటాయిస్తున్నారని ప్రస్తుతం అన్ని సంఘాల తరఫున మహబూబ్‌నగర్ జిల్లా పార్లమెంటు స్థానాన్ని బీసీల కేటాయించాలని ఆయన పిలుపునిచ్చారు. బీసీలకు హక్కుల సాధన కోసం ఎవరు మాట్లాడటం లేదని అన్ని బీసీ కులాలు ఏకం కావాలని ఆయన అన్నారు.సమావేశంలో బాలనగర్ మండల రజక సంఘం అధ్యక్షుడు చిట్యాల శంకర్, బాలానగర్ గ్రామ కమిటీ అధ్యక్షులు రవికుమార్,ఎల్ఐసి ఏజెంట్. కురువ శీను, కృష్ణయ్య, జంగయ్య, భాస్కర్, కంచనపల్లి చెన్నయ్య,ఎడ్ల బాబు .తదితరులు ఉన్నారు.

నిజం మాట్లాడిన..అందుకే అరుణమ్మ ముఖం చాటేసింది

- చల్లా వంశీచంద్ రెడ్డి

నవ తెలంగాణ - మహబూబ్ నగర్



2019 లోక్ సభ ఎన్నికల్లో పోటీ చేసేందుకు మాజీ మంత్రి డికె అరుణ కాంగ్రెస్ పార్టీ సమావేశంలో 15 కోట్ల రూపాయలు ఇస్తేనే పోటీ చేస్తానని డిమాండ్ చేసిందని సిడబ్ల్యూసి ప్రత్యేక అహ్వానితులు చల్లా వంశీచంద్ రెడ్డి చేసిన ఆరోపణల నేపథ్యంలో ఏదైనా రామాలయంలో బహిరంగ ప్రమాణానికి సిద్ధమని ఇరువురి మధ్య సవాళ్లు, ప్రతి సవాళ్లు జరిగాయి. ఆదివారం చల్లా వంశీచంద్ రెడ్డి చెప్పిన సమయం కంటే ముందుగానే కాంగ్రెస్ శ్రేణులతో కలిసి పట్టణంలోని రామాలయ దేవస్థానానికి చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సవాల్‌కు సిద్ధమన్న డికె అరుణ కోసం ఎదురుచూశారు.చివరికి ఆమె రాకపోవడంతో స్థానిక విలేకరులతో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మహబూబ్‌నగర్,మక్తల్ ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్ రెడ్డి గారు , వాకిటి శ్రీహరి గారు, కాంగ్రెస్ ముఖ్య నాయకులతో కలిసి చల్లా వంశీచంద్ రెడ్డి మాట్లాడుతూ..ధర్మానికి, నీతికి, నిజాయితీకి నిలువెత్తు రూపం శ్రీరాముడని, అలాంటి ఈ పుణ్యక్షేత్రం వేదికగా తాను చెప్పింది నిజం కాబట్టే..సవాల్ స్వీకరించకుండా డికె అరుణ తోక ముడిచి ముఖం చాటేసారని ఆరోపించారు. ఇప్పటికైనా ఆధారాలతో కూడిన ఆరోపణలు చేయాలే తప్పా అసత్య ప్రచారాలు మానుకోవాలని, లేని పక్షంలో ప్రజల్లో ఇలాగే భంగపాటు తప్పదని వంశీ చంద్ రెడ్డి హితవు పలికారు. ఆయన వెంట మహబూబ్ నగర్ ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి మక్తల్ ఎమ్మెల్యే వాటికి శ్రీహరి పిసిసి కార్యదర్శి వినోద్ కుమార్ సీనియర్ నాయకులు ఎన్ పి వెంకటేష్, ఆనంద్ గౌడ్ పట్టణ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్ తదితరులు ఉన్నారు.

పాలమూరు విభాగ్ స్థాయి ఖేల్ కూద్

- విద్యార్థుల సమగ్ర వికాసమే లక్ష్యంగా పని చేస్తున్న శిశుమందిరాల కృషి అభినందనీయం
- పాలమూరు జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షుడు, బీజేపీ రాష్ట్ర కోశాధికారి బండారి శాంతకుమార్

మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి



శ్రీ సరస్వతీ విద్యాపీఠం తెలంగాణ ఆధ్వర్యంలో నారాయణపేట లో నిర్వహించిన విభాగ్ స్థాయి ఖేల్ కూద్ ఆటలపోటీల్లో శ్రీ సరస్వతీ శిశుమందిర్ మక్తల్ విద్యార్థులు విశేష ప్రతిభ కనపరిచారు. ఉమ్మడి పాలమూరు జిల్లా వ్యాప్తంగా ఉన్న 30 శిశుమందిరాల పాఠశాల విద్యార్థులు పాల్గొన్న విభాగ్ స్థాయి ఆటలపోటీల్లో వరుసగా బాలురు బాలికల కబడ్డీలో రెండింటిలో ప్రథమ స్థానంలో వ్యక్తిగత ఆటలైన లాంగ్ జంప్ హై జంప్ రన్నింగ్ అన్ని ఆటలలో కూడా కలిపి 11 ప్రథమ స్థాయి బహుమతులు పొందడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథి బండారి శాంతకుమార్ మాట్లాడుతూ విద్యార్థులు ఎంతో చురుగ్గా ఆటలలో పాల్గొన్నారని అభినందించారు. కేవలం చదువు మాత్రమే కాకుండా విద్యార్థులు ఆటల్లో కూడా రాణించాలని అప్పుడే సమగ్ర వికాసం అలవడుతుందని అన్నారు.ఆటల ద్వారా ఆనందంతో పాటు క్రమశిక్షణ నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని సంపూర్ణ ఆరోగ్యానికి ఆటలు సహాయపడతాయని అన్నారు. విద్యారంగం అంటే కేవలం ర్యాంకుల కోసమని మార్కులు కాగితాలతో కుస్తీ పట్టడంగా మారిపోయిన నేటి విద్యా వ్యవస్థలో ఆటలను యోగా సదాచారం వంటి అంశాలను విద్యావిషయక అంశాలుగా చేర్చుకుని విద్యార్థుల సంపూర్ణ వికాసం కోసం కృషి చేస్తున్న శిశుమందిరాలను అభినందించి ఆదరించాల్సిన అవసరం సమాజానికి ఉన్నదని అన్నారు. అనంతరం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బిజెపి రాష్ట్ర కోశాధికారి వాలీబాల్ అంతర్జాతీయ క్రీడాకారులు శ్రీ బండారి శాంతకుమార్ క్రీడలలో గెలుపొందిన అందరూ విద్యార్థులకు బహుమతులు అంద చేశారు. అలాగే ఆటల నిర్వహణ చేసిన వ్యాయామ ఉపాధ్యాయులకు సన్మానించడం జరిగింది. కార్యక్రమంలో విద్యాపీఠం జిల్లా అధ్యక్షుడు గోపన్ బాయి బాలరాజు, కార్యదర్శి సీతారాములు , పి.ఈ.టి. రమణ,వెంకటయ్య,పాఠశాలల ఆచార్యులు తల్లితండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

నాగర్ కర్నూల్ ఎంపీ అభ్యర్థిగా అవకాశం కల్పించండి

మహబూబ్ నగర్ : రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ (ఎస్సీ రిజర్వుడ్) స్థానానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తన పేరు పరిశీలించాలని కోరుతూ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, సీనియర్ నాయకుడు ఎస్.వినోద్ కుమార్ ఆదివారం జిల్లా కేంద్రంలో సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచంద్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. నేను గత 34 ఏళ్ల నుంచి కాంగ్రెస్ లో చురుగ్గా పనిచేస్తూ పార్టీ పటిష్టత కోసం నావంతు కృషి చేస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఆశయాలు, సిద్ధాంతాల పట్ల ఆకర్షితులైన నేను దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ స్ఫూర్తి తో రాజకీయాల్లో చేరి ఎన్ఎస్ యూఐ , యువజన కాంగ్రెస్, జిల్లా కాంగ్రెస్ కమిటీలో పలు పదవులు చేపటినట్లు వినతిలో పేర్కొన్నారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ పరిధిలో మెజార్టీగా మాదిగ సామాజిక వర్గం ఉందని, ఈ నియోజకవర్గం పరిధిలోని ఆలంపూర్ అసెంబ్లీ నియోజకవర్గం అయిజ మండలం సీటీపాడ్ సొంత గ్రామమని తెలిపారు. నా సేవలను గుర్తించి నాగర్ కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేయడానికి అవకాశం కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం

నవతెలంగాణ- రాజాపూర్



రాజాపూర్ మండల కేంద్రంలో చారుకొండ కృష్ణయ్య (70) అనారోగ్యంతో మరణించారు.మృతికి బీఆర్ఎస్ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి సంతాపం తెలి పారు. అనంతరం అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు 5000/-రూపాయలు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ హన్మగాళ్ల నర్సింహులు, బీఆర్ఎస్ మండల్ ఉపాధ్యక్షులు రాచమల్ల యాదగిరి, నవర్తి దేవేందర్, వార్డ్ మెంబర్ లింగం, సున్నం శ్రీనివాస్, వెంకట్రావు , చార్కొండ బాలయ్య, జగతయ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
వనపర్తి
సోమవారం | జనవరి 29, 2024 | www.navatelangana.com

పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



వనపర్తి : వనపర్తి పాలిటెక్నిక్ కళాశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం వేడుకగా జరిగింది. వనపర్తి పాలిటెక్నిక్ కళాశాల ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటి వరకు కాలేజీ లో చదివిన విద్యార్థులు కళాశాల ఆవరణలో నిర్వహించిన సమ్మేళనానికి పెద్ద సంఖ్య లో హాజరయ్యారు. కాగా, ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పాలిటెక్నిక్ కాలేజీ పూర్వ విద్యార్థుల అసోసియేషన్ డైరీ ని ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ కళాశాల లో చదివిన వారు ప్రస్తుతం ఎంతో ఉన్నత స్థానాల్లో ఉన్నారని చెప్పారు. తన స్నేహితుడు దూరిశెట్టి అనుదీప్ తండ్రి దూరిశెట్టి మనోహర్ కు ఈ కళాశాలతో ఎంతో అనుబంధం ఉందని కలెక్టర్ గుర్తు చేసారు.

సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా : ఎమ్మెల్యే



ఇటిక్యాల : ముదిరాజ్‌ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి తనవంతుగా కృషి చేస్తానని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. ఆదివారం నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జోగులాంబ గద్వాల జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం చైర్మన్ గోపాలు, వైస్ చైర్మన్ మద్దిలేటిలు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ముది రాజుల ఆర్థిక స్థితిగతులపై , మత్స్యకారుల సమస్యలపై చైర్మన్ గోపాల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీధర్ కి వివరిం చారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి తనవంతుగా కృషి చేస్తాన్నన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ముదిరాజ్ సంఘం నాయకులు ఎద్దుల రాముడు, ముదిరాజ్ ఐక్య వేదిక కన్వీనర్ టి జి రాజు, కర్నె నరసింహ, పుల్లూరు నాగులు తదితర నాయకులు ఉన్నారు.

బీసీ కులగణన నిర్ణయం హర్షణీయం

- జిల్లా కన్వీనర్ మండ్ల దేవన్న నాయుడు



వనపర్తి : తెలంగాణ రాష్ట్ర కుల గణన ప్రక్రియను చేపట్టాలనే బీసీల న్యాయమైన డిమాండ్ ను పెద్ద మనసుతో అర్థం చేసుకొని నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికి తెలంగాణ వాల్మీకి సంఘం ఉమ్మడి పాలమూరు జిల్లా కన్వీనర్, కాంగ్రెస్ నాయకులు మండ్ల దేవన్న నాయుడు ఆదివారం ఒక ప్రకటనలో ధన్యవాదాలు తెలిపారు. అన్ని కులాల అభివృద్ధికి కుల గణన అవసరమని, వెనుకబడిన తరగతుల (బీసీ)ల గణన ద్వారా సామాజిక, రాజకీయ మార్పులు వస్తాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో బీసి డిక్లరేషన్ లోనే ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో బీసీ కుల గణన నీ నిర్వహిస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారని మండ్ల దేవన్న నాయుడు అన్నారు. మంత్రివర్గం ద్వారా ఉప సంఘాన్ని ఏర్పాటు చేసి బీసీ కమిషన్ ద్వారా బీసీ కుల గణన రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించాలన్నారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం బీసీల ఆర్థిక కోణాన్ని ఏనాడు పట్టించుకున్న పాపానపోలేదన్నారు. గత ప్రభుత్వా లు ప్రోత్సహించిన బీసీ కార్పొరేషన్ రుణాలను ప్రభుత్వం పూర్తిగా పక్కన పెట్టిందన్నారు. బిసి కులగనన ఇప్పటికే బీహార్ రాష్ట్రాల్లో కుల గణన పూర్తి చేశారని గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్ కూడా ప్రస్తుతం బీసీ కుల గణన కొనసాగుతుందని తెలిపారు. మూడో రాష్ట్రంగా తెలంగాణలోని బిసి కుల గణన చేపట్టడం మంచి విషయమని సంతోషం వ్యక్తం చేశారు.

కార్మిక సమస్యలపై ప్రభుత్వం స్పందించాలి

- జిల్లా గౌరవాధ్యక్షులు మండ్ల రాజు

పానగల్ : తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్, సీఐటీయూ పాన్గల్ మండల కమిటీ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం మండల కేంద్రంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు సుగ్రీవుడు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు మండ్ల రాజు పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కారం చేయాలని, న్యాయమైన డిమాండ్ల సాధనకు 2023 జూలై, ఆగస్టు నెలలో సమ్మె చేస్తున్న సందర్భంగా. అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం పంచాయతీరాజ్ శాఖ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు గారు ఇచ్చిన హామీలు అమలు చేయాలని, సమ్మెల సందర్భంగా అప్పుడు ప్రతిపక్ష హెూదాలో ఉన్న కాంగ్రెస్ ఇప్పుడు అధికాంపక్షంలో ఉం దని, వెంటనే పంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. 6 గ్యారెంటీలలో గ్రామపంచాయతీ కార్మికులకు ప్రాధాన్యత ఇవ్వాలని, మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలని, పంచాయతీ కార్మికులకు పని బారిన తగ్గించాలని, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని, కనీస వేతనం రూ.26,000 అమలు చేయాలని, ప్రభుత్వమే రూ. 399లతో పోస్ట్ ఆఫీస్‌ల ద్వారా రూ.10 లక్షల ఇన్సూరెన్స్ పథకాన్ని అమలు చేయాలని, ప్రమాదంలో చనిపోయిన కార్మిక కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఎంపీడీవో పరిధిలో ఉన్న సమస్యలన్నిటిని కూడా తక్షణమే పరిష్కారం చేయాలని కోరారు. సమస్యలను పరిష్కారం చేయని బీఆర్ఎస్‌ను తిరస్కరించి ఎన్నికలలో కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకొచ్చారని, కొత్తగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం అన్న సమస్యలపై స్పందించాలని అన్నారు. కార్మికుల హక్కుల కోసం కార్మికుల పక్షాన నిలబడే సీఐటీయూ సంఘం ఉందని. కార్మికులు ఎవరు అధైర్య పడవద్దని, మీ సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా ఉద్యమిస్తామని అన్నారు. ప్రజా వ్యతిరేక ప్రభుత్వాలపై ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ సూర్యవంశం రాము. తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల నాయకులు. కిషన్ నాయక్. చంద్రశేఖర్ రంగస్వామి, ఆది హరిజనయా, బాలస్వామి, తిరుపతయ్య, బాలకృష్ణ, శివరాజ్, చందు. అంజిరెడ్డి కృష్ణమ్మ శాంతమ్మ రాములమ్మ, ఎల్లమ్మ రెడ్డమ్మ, లాల్ నాయక్, ఎల్లయ్య, మద్దిలేటి, సురేందర్ ,రాముడు, గోవిందు వివిధ గ్రామాలకు సంబంధించిన గ్రామపంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



క్రీడా ప్రాంగణం ముస్తాబు



పెబ్బేరు : తెలంగాణ ప్రభుత్వ నిధులు రెండు లక్షలతో క్రీడా ప్రాంగణం పెబ్బేరు మున్సిపాలిటీ క్రీడాకారులకు గ్రౌండ్ అనేది ఒక కల గత ప్రభుత్వం పిజెపి క్యాంపు కాలనీలో 9 ఎకరాల స్థలాన్ని కేటాయించింది. దాన్ని సుందరంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చిన చేయలేకపోయింది. వచ్చే నెల రెండో వారంలో శ్రీ చౌడేశ్వరి దేవి జాతర ఉత్సవాలు పట్టణంలో ఘనంగా జరగనున్నాయి. ఈ సందర్భంగా ప్రతి ఏడాది మాదిరిగా ఈసారి క్రికెట్ పోటీలు నిర్వహించడం ఆనవాయితీ క్రీడా ప్రాంగణాన్ని ముస్తాబు చేయాలని మున్సిపాలిటీ పాలకవర్గాన్ని యువజన సంఘాల సభ్యులు కలిసి విన్నవించిన పట్టించుకోలేదు. ఈ విషయాన్ని వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి దృష్టికి తీసుకుపోగా కలెక్టర్ నిధులు రెండు లక్షల కేటాయించారని క్రీడాకారులు తెలిపారు. రెండు లక్షల నిధులతో సుందరంగా క్రీడా ప్రాంగణాన్ని ముస్తాబు చేస్తున్నారు. ఈ సందర్భంగా క్రీడాకారులు కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే మెగా రెడ్డికి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ కు కృతజ్ఞతలు తెలిపారు. చురుగ్గా క్రీడా ప్రాంగణం ముస్తాబు అవుతుంది.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

పెబ్బేరు : పేబ్బేరు మండలం విద్యుత్ ఉపకేంద్రం వద్ద మరమ్మతుల కారణంగా సోమవారం మధ్యాహ్నం 3 నుంచి 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు ఏడీఈ శ్రీకాంత్ , ఏఈ ప్రణీత్ సాగర్ తెలిపారు. దీంతో చెలిమిళ్ళ, పెబ్బేరు, కిష్టారెడ్డిపేట, రంగాపూర్, తోమలపల్లి, వైశాఖపూర్, రామమ్మపేట, రాంపురం గ్రామాల ప్రజలకు అంతరాయం కలుగుతుందని తెలిపారు. దీందుకు ప్రజలు సహకరించలని కోరారు.

ఎమ్మెల్యేను కలిసిన ఎస్ఐ



ఊట్కూర్ : మక్తల్ నియోజకవర్గ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరిని మక్తల్ నూతనంగా ఎస్ఐగా పదవీ బాధ్యతలు స్వీకరించిన వై వి లక్ష్మారెడ్డి ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకే అందజేశారు.

సీఐటీయూ నుంచి..

శ్రీహరి, గోపాలకృష్ణ బహిష్కరణ

వనపర్తి : గత కొంతకాలంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శిగా పనిచేసిన ఆత్మకూరు శ్రీహరి, గోపాలకృష్ణ సంఘ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడడంతో పాటు సీపీఐలో చేరిన కారణంగా సీఐటీయూ నుంచి బహిష్కరించినట్లు సీఐటీయూ వనపర్తి జిల్లా అధ్యక్షులు ఎం. రాజు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సీఐటీయూ జిల్లా ఆఫీస్ బేరర్స్ నుంచి, జిల్లా కమిటీ నుంచి సీఐటీయూ జిల్లా కమిటీ బహిష్కరిస్తున్నట్లు పేర్కొన్నారు. భవిష్యత్తులో సీఐటీయూకు శ్రీహరి, గోపాలకృష్ణలకు ఎలాంటి సంబంధం లేదని తెలిపారు . సీఐటీయూ అనుబంధ సంఘాలు గోపాలకృష్ణతో గానీ, శ్రీహరితో గానీ ఎలాంటి సంబంధాలు కొనసాగించరాదనీ చైతన్యంతో మెలగాలని తెలిపారు.

ప్రమాదవశాత్తు దంతనూర్‌వాసి మృతి

- కన్నీరుమున్నీరైన కుటుంబ సభ్యులు



మదనాపురం : మండలంలోని దంతనూర్ గ్రామానికి చెందిన వడ్ల శ్రీనివాస్ చారి (54)ప్రమాదవశాత్తు మృతి చెందాడు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం... దంతనూర్‌కి చెందిన వడ్ల శ్రీనివాస్‌చారి గత రెండు రోజుల కిందట శివమాల ధరించారు. ఆదివారం సాయంత్రం వేళల్లో గ్రామ సమీపంలోని వాగుకి వెళ్లి రోడ్డు పైకి ఎక్కుతుండగా జారీ కిందపడ్డాడు. దీంతో అక్కడున్న పైపుల మధ్యలో కాలు ఇరుక్కోవడంతో కొద్దిసేపు ఇబ్బంది పడుతూ అక్క డిక్కడే మృతి చెందాడు. ఆయన మృతిని జీర్ణించుకోలేని కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. వడ్ల శ్రీనివాస్ చారికి భార్య లలితమ్మ, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

రాజ్యాధికారమే లక్ష్యంగా పోరాటం చేయాలి

- డా.ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్



ఇటిక్యాల : రాజ్యాధికారమే అంతిమ లక్ష్యంగా బహుజనులు రాజకీయ పోరాటాలకి సిద్ధం కావాలని బహు జన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా. ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ పిలుపునిచ్చారు. ఆదివారం జోగులాంబ గద్వాల జిల్లా ఇటిక్యాల మండలం సాతర్లలో భారత రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్క రించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బహు జన మహనీయుల విగ్రహాలతో పాటు, బహుజన వాదం బలమైన శక్తిగా మారి,రాజకీయ ఉద్యమంగా మారితేనే బహుజనులకు రాజ్యాధికారం దక్కుతుందని అన్నారు. రాజ్యాధికారంతోనే బహుజనులు తలరాతలు మారతాయన్న ఆయన ఆ దిశగా రాజకీయంగా పోరాటాన్ని ఉధృతం చేయాలన్నారు. రాజ్యాంగంలో కుల, మతాలకు అతీతంగా డా.బి. ఆర్. అంబేద్కర్ కల్పించిన ఓటు హక్కును బీరు, బిర్యానీ, డబ్బులకు అమ్ముకోవద్దని కోరారు. బీసీ,ఎస్సీ, ఎస్టీ వర్గాల ప్రజలు రాయితీలు,సంక్షేమ పథకాలకు రాజీపడి, ఆధిపత్య పార్టీలకు ఓట్లు వేయకుండా పేద వర్గాల సంక్షేమం కోసం పోరాడుతున్న బీఎస్పీకి ఓట్లు వేయాలన్నారు. సామాజిక న్యాయమే లక్ష్యంగా బీసీ,ఎస్సీ, ఎస్టీ,మైనార్టీ, అగ్రకుల పేదల అభివృద్ధి కోసం బీఎస్పీ నిరంతరం పోరాడుతుందన్నారు. ఈ సమావేశంలో బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు ఎం.సీ కేశవరావు, నాయకులు ఎం.జి.కృష్ణ, బండి పృథ్వీరాజ్, రెహమాన్ మధు గౌడ్, తురుపాల్, రవిచంద్ర, శారద,గ్రామ సర్పంచ్ ఉండవల్లి జయచంద్ర రెడ్డి, ఎంపీటీసీ లత చంద్ర గౌడ్,ఉప సర్పంచ్ రామన్న,మాజీ సర్పంచ్ వెంకటన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయండి

- ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మొగిలి



మదనాపురం : పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ , ఫీజ్ రీయింబర్స్మెంట్ విడుదల కోసం జరిగే కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మొగిలి పిలుపునిచ్చారు. కొత్తకోట మండల కేంద్రంలోని పాఠశాలలకు తిరిగి మాట్లాడారు. విద్యార్థుల ధరలకు అనుగుణంగా మెస్, కాస్మోటిక్ చార్జీలను ప్రభుత్వం పెంచాలని, పెండింగ్లో ఉన్న డైట్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలన్నారు. వనపర్తి జిల్లాలో నూతన వసతి గృహాలు ఏర్పాటు చేసి,పదవ తరగతి విద్యార్థులకు స్పెషల్ మెనూ అందించాలని వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుత విద్యా సంవత్సరంలో కలిపి రూ.7,800 కోట్లు పెండింగ్లో స్కాలర్షిప్ష ఉన్నట్లు గుర్తు చేశారు. ఈ బకాయిలను త్వరగా చెల్లించాలని ఎస్ఎఫ్ఐ నాయకులతో కలిసి డిమాండ్ చేశారు. వనపర్తి జిల్లా వ్యాప్తంగా హాస్టల్ విద్యార్థిని, విద్యార్థులకు సొంత వసతి గృహాలు లేక ఇబ్బంది పడుతున్నారని, గత మూడు సంవత్స రాలుగా ట్యూషన్ ఫీజు రాలేని కారణంగా విద్యార్థులు తీవ్రమైన సమస్యలు ఎదుర్కొంటున్నట్లు ఆరోపించారు. డిమాండ్ల సాధనకు నేడు చేపట్టే చలో కలెక్టరేట్‌కి వేలాదిగా విద్యార్థులు తరలిరావాలని, అందుకు ప్రభుత్వ ప్రవేట్ విద్యా సంస్థ యాజమాన్యాలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐటీఐ ఎస్ఎఫ్ఐ నూతన కళాశాల కమిటీ ప్రెసిడెంట్ రాజా వర్ధన్, సెక్రెటరీ గోవర్ధన్ గౌడ్, సూపర్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మత మౌఢ్య మోడీ ప్రభుత్వానికి గద్దె దించాలి

నవ తెలంగాణ -మహబూబ్ నగర్

ప్రజాస్వామ్యం పాలన విధ్వంసం చేస్తూ మదమెక్కిన మత మౌఢ్యంతో విద్వేష పాలన సాగిస్తున్న ప్రధాన మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి యం.బాల్ నరసింహ పిలుపునిచ్చారు. ఆదివారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో జిల్లా కార్యవర్గం మరియు జిల్లా సమితి సమావేశాలు పి.సురేష్ అధ్యక్షతన జరిగాయి. ఈ సందర్భంగా యం.బాల్ నరసింహ మాట్లాడుతూ:-మోడీ ప్రభుత్వం భారత రాజ్యాంగ పీఠికకు సమాధి కడుతూ రాజ్యాంగ స్థానంలో మను ధర్మ సిద్ధాంతాన్ని అమలు చేసేందుకే దేశంలో విద్వేషపు మతచిచ్చుకు ఆజ్యం పోస్తుందని అన్నారు. దేవాలయంలో కొలువుదిరాల్సిన రాముడికి రాజకీయ రంగులు అద్దుతున్నారని ఓటు బ్యాంకు పెంచుకునే విధంగా పాలన తంతు సాగుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు మోడీ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు ఏ ఒక్కటైన అమలు చేసిందా అని ప్రశ్నించారు. నల్లధనం తెచ్చి ప్రతి కుటుంబానికి 15 లక్షలు జమ చేస్తామని హామీ ఇచ్చారని నల్లధనంపై తక్షణమే శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అచ్చేదిన్ అంటూనే దేశంలో అడ్డు అదుపు లేకుండా ధరలు పెంచుతూ ప్రజల నడ్డి విరుస్తున్నారని అన్నారు.ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి బి.బాల కిషన్,జిల్లా కార్యవర్గ సభ్యులు డి.రాము, పి.సురేష్,అల్వాల్ రెడ్డి, జిల్లా సమితి సభ్యులు బి.ఆర్.విల్సన్, చాన్ పాషా, అమర జ్యోతి, సంతోష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

30 తేదీన ముఖ్యమంత్రితో చర్చిస్తా

- మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి
- గతంలోని అసెంబ్లీలో మీ సమస్యలు అసెంబ్లీలో లేవనెత్తా.... వంశి
- 63 శాఖల పనులు ఒక కార్యదర్శి చేయడం అన్యాయం
- కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి హర్ష
- 5 ఏళ్లుగా మా సమస్యలపై అధికారులు ప్రజాప్రతిని చుట్టూ తిరిగాం
- తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు శివప్రసాద్

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

మేజర్ గ్రామపంచాయతీకి సర్పంచిగా పనిచేసిన నాటినుండి పంచాయతీ కార్యదర్శుల పనులు, విధులు, ఒత్తిడి, కష్టాలు నాకు తెలుసు అని ఈనెల 30వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో నాతో పాటు దేవరకద్ర మహబూబ్ నగర్ నారాయణపేట శాసనసభ్యులతో కలసి జరిగే సమావేశంలో చర్చిస్తానని మక్తల్ ఎమ్మెల్యే ఒకటి శ్రీహరి హామీ ఇచ్చారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని గ్రౌండ్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో మహబూబ్ నగర్ పార్లమెంటు నియోజకవర్గం ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం జిల్లా అధ్యక్షుడు శివప్రసాద్ అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా జిల్లా అధ్యక్షులు శివప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రం తో పాటు మహబూబ్ నగర్ జిల్లాలో పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శుల సమస్యలను కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులకు వివరించారు. ఐదు ఏళ్ల క్రితం ప్రభుత్వం జేఎన్టీయూ యూనివర్సిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన మైనస్ మార్కుల పరీక్షలు రాసి ఉద్యోగం సంపాదించామని వారు తెలిపారు. రెండు సంవత్సరాల శిక్షణ పరిమితితో అగ్రిమెంటుపై సంతకం చేసి నాలుగు సంవత్సరాలు ఎలాంటి హక్కులు విధులు బాధ్యతలు లేకుండానే ప్రభుత్వం చెప్పిన అన్ని విధులు నిర్వహించామని గుర్తు చేశారు. డిమాండ్ల సమస్యల పరిష్కారం కోసం జిల్లా అధికారులు ప్రజాప్రతినిధులు మంత్రుల చుట్టూ ఎన్నిసార్లు తిరిగి వినతి పత్రాలు ఇచ్చిన మా గోడు పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై 100శాతం ఆశతో ఉన్నామని మా సమస్యలు పరిష్కరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అనంతరం మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాట్లాడుతూ మక్తల్ మేజర్ గ్రామపంచాయతీకి సర్పంచ్గా పనిచేసిన నాటి నుండి గ్రామ అభివృద్ధికి ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ఎన్ని ఒత్తిళ్లు వచ్చినా తట్టుకొని నిత్యం పనిచేసే పంచాయతీ కార్యదర్శుల సమస్యలు నాకు తెలుసు అని వారు అన్నారు. మీ మీ డిమాండ్లు న్యాయబద్ధంగా ఉన్నాయని, మహిళా ఉద్యోగులకు ప్రసూతి సెలవుల విషయంలో ప్రభుత్వం పెట్టిన శరత్ ఎంతో బాధా కలుగుతుందన్నారు. హక్కుల కోసం అడుక్కోవద్దని పోరాడి సాధించుకోవాలని వారు సూచించారు. కార్యదర్శిల సమస్యలను ఈనెల 30వ తేదీన నా తోటి శాసనసభ్యులతో కలిసి ముఖ్యమంత్రితో చర్చిస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ మాజీ శాసనసభ్యులు సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు వంశీ చందర్ రెడ్డి మాట్లాడుతూ నేను కల్వకుర్తి ఎమ్మెల్యేగా పనిచేసిన అప్పుడే మీ అంశాలను అసెంబ్లీలో లేవనిత్యానని ప్రభుత్వంపై అనేకసార్లు కొట్లాడాలని తెలిపారు. నేటికీ ఓపిఎస్ సులగిస్తున్న జీతం చాలా తక్కువ ఉందని ప్రభుత్వం పై పెద్దగా భారం కూడా పడదని వెంటనే ప్రభుత్వంతో చర్చించి న్యాయం చేస్తానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శుల పని ఒక యంత్రం చేసే పని కన్నా ఎక్కువగా ఉంటుందన్నారు. ఒక జిల్లా కలెక్టర్ జిల్లాలో ప్రభుత్వ పథకాలను అమలు చేసేందుకు 63 శాఖల అధికారులు అందుబాటులో ఉంటారని వారు తెలిపారు. అదే పనులు గ్రామస్థాయిలో ఒక్క కార్యదర్శి నిర్వహిస్తారని దీనికి తగిన ప్రతిఫలం హక్కులు గత ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోలేదని వారు తెలిపారు. గత ప్రభుత్వ పాలనలో మా సర్వీసును గుర్తించి క్రమబద్ధీకరణ చేయాలని 16 రోజులుగా ప్రభుత్వం ఎన్ని భయభ్రాంతులకు గురిచేసిన సమ్మె నిర్వహించారని గుర్తు చేశారు.అప్పుడు పీసీసీ అధ్యక్షులుగా పనిచేస్తున్న రేవంత్ రెడ్డి పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పై ప్రభుత్వం పై ఒత్తిడితే ఎందుకు కృషి చేశారని తెలిపారు. .ఈ సమావేశంలో తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల ఫెడరేషన్ రాష్ట్ర కోశాధికారి శశిధర్, లీగల్ సెల్ కన్వీనర్ లక్ష్మీనారాయణ, రాష్ట్ర కమిటీ సభ్యురాలు కే నర్మద వివిధ జిల్లాల అధ్యక్షులు అశోక్, నరేందర్ రెడ్డి, రాధాగోపాల్, లాలప్ప ,ప్రదీప్ పార్లమెంట్ నియోజకవర్గంలోని జిల్లాల నుండి పంచాయతీ కార్యదర్శిలు హాజరయ్యారు.

నాలుగు రోజులలో సర్పంచ్‌ల పదవి కాలం పూర్తి

- సస్పెండ్ వెనుక కుట్ర పూరితం
- న్యాయస్థానాలను ఆశ్రయిస్తాం
- మహిళా సర్పంచ్ కొత్త శిరీష రవీందర్ రావు



నవతెలంగాణ-ఉప్పునుంతల

గత అసెంబ్లీ ఎలక్షన్ నుండి గ్రామంలో చోటు చేసుకున్న పరిణామాలలో భాగంగా రాజకీయంగా ఎదుర్కోలేక ఒక మహిళ సర్పంచ్‌పై పగ తీర్చుకున్న కాంగ్రెస్ నాయకులు అని ఆదివారం పెద్దాపురం గ్రామ మాజీ సర్పంచ్ కొత్త శిరీష రవీందర్ రావు సోషల్ మీడియా ద్వారా ఆవేదన వ్యక్తం చేశారు. ప్రకటనలో మాట్లాడుతూ సర్పంచ్ అయిన నన్ను డీపీఓ సస్పెండ్ చేశారన్నారు. గ్రామానికి చెందిన వేముల నరసింహారావు ఫిర్యాదుతో గత రెండు రోజుల క్రితం సోకజ్ నోటీసు ఇచ్చారన్నారు. డీపీఓ ఏదైతే ఏడు పాయింట్ల మీద వివరణ అడిగారో వాటికి పూర్తిగా రికార్డులు సమర్పించామన్నారు. కానీ అధికారపక్ష నాయకుని పోర్బలంతో ఎదుర్కొనే శక్తి లేక అధికారాన్ని అడ్డుపెట్టుకొని గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి పదంలో నడిపిస్తే ఏమాత్రం ఒక అధికారిని పెట్టి గ్రామ పంచాయతీలో సర్పంచ్‌తో విచారణ చేయకుండా ఏకపక్షంగా నాపైన చర్య తీసుకున్నారని, ఒక అధికారి వచ్చి విచారణ చేసి తప్పు అని తేలితే ఏ శిక్షకైనా మేము అర్హులమేనన్నారు. కానీ ఈరోజు అధికారం ఉంది కదా అని ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గంలో ఒక మహిళా సర్పంచ్‌పై వారు నాలుగు రోజుల పదవి ఉండగానే ఇలాంటి చర్య తీసుకోవడం ప్రభుత్వానికి తగదన్నారు. కొన్ని రోజుల నుండి నరసింహారావు చేస్తున్న అసత్య ప్రచారాలు గ్రామంలో అందరూ గమనిస్తూ ఉన్నారన్నారు. కొత్త రవీందర్ రావు మండల బీఆర్ఎస్ అధ్యక్షులుగా ఉన్న కారణంగా ఈ ప్రభుత్వం 6 గ్యారంటీల పేరుతో మోస పూరిత వాగ్దానాలతో గెలవడం ప్రజలను తప్పుదోవ పట్టించిందన్నారు. గత కొన్ని సంవత్సరాల క్రితం నరసింహారావు భార్య వేముల నివేదిత రాజనగరం అనే రెవెన్యూ విలేజిలో ఆమె పేరుపైన భూమి లేకున్నా ఆదర్శ రైతుగా జీతం తీసుకుం టుందని అధికారులకు ఫిర్యాదు చేశామన్నారు. అదేవిధంగా నరసింహారావు గ్రామానికి అతి సమీపంలో ఉన్న తన వ్యవసాయ పొలంలో 60 మీటర్ల దూరం లో కోళ్ల ఫారం నిర్మాణం చేపడుతుంటే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసి అడ్డుకు న్నామన్నారు. అదేవిధంగా గ్రామాని ఆనుకొని ఉన్న వేముల నరసింహారావు కుమారుడు వేముల వివేక్ వ్యవసాయ పొలం గ్రామ పంచాయతీలో పర్మిషన్ లేకుండా లేఔట్ చేసి ఇరుకు బాటలు చేస్తూ అమ్ముకొని రెండు ఎకరాల భూమిపై గ్రామ పంచాయతీకి లేఔట్‌లో రావలసిన భూమిని ఇవ్వకుండా ఏకపక్షంగా గ్రామస్తులకు అమ్ముకున్నారన్నారు. ప్రతి ఎలక్షన్లో అమ్మిన భూమి గుంజుకుంటా మని బెదిరించి ఓట్లు వేయించుకున్నారన్నారు. అందుకు కొన్ని రోజుల క్రితం హైకోర్టులో వేముల భరత్ మీద, నరసింహారావు మీద రూల్స్ ప్రకారంగా గ్రామ పంచాయతీకి రావాల్సిన భూమి గ్రామపంచాయతీకి ఇవ్వాలని, గ్రామ ప్రజలకు అమ్మిన భూమిని రిజిస్ట్రేషన్ చేయాలని ఏదైతే వేముల భరత్ భూమి అమ్ముకొని విదేశాలకు వెళ్లారో అతని పాస్‌పోర్టు క్యాన్సిల్ చేసి విచారణకు పిలవాలని నా భర్త కొత్త రవీందర్‌రావు న్యాయ స్థానాన్ని ఆశ్రయించారన్నారు. ప్రజలకు రిజిస్ట్రేషన్ చేయాలని అన్నందుకు మండలంలో బీఆర్ఎస్ తరఫున పని చేస్తున్నందుకు ఎలాగైనా పగ తీర్చుకోవాలని ఇలాంటి కుట్రలకు తెరలేపారన్నారు. అలాగే కొత్త ప్రభుత్వం ఏర్పడ్డ రెండు రోజుల నుండి దుందుభి నది నుండి నరసింహారావు టిప్పర్లతో ఇసుక తరలించి ఉప్పునుంతల ఊరు బయట పోసి అమ్ముకుంటుండ గా నా భర్త పట్టుకొని మీడియాకు సమాచారం ఇచ్చినందుకు ఇప్పుడు నన్ను సస్పెండ్ చేయించారన్నారు. ప్రజా పాలన అంటే ఒక మహిళా సర్పంచ్ మీద కక్షపూరితంగా ఇలాంటి చర్య తీసుకోమా అన్నారు. కాంగ్రెస్ చేస్తున్న ఇలాంటి చర్యలకు ఈ నియోజకవర్గ ముఖ్యమంత్రి జవాబు చెప్పాలన్నారు. తప్పు జరిగిందంటే ఎంక్వయిరీ ఆఫీసర్‌ను పెట్టాలి. లేకపోతే రికవరీ చేయించాల న్నారు. ఒక సాధారణమైన వ్యక్తి తెల్ల కాగితంపై రాసిస్తే సస్పెండ్ ఎలా అవుతుం దన్నారు. మండలంలో వైకుంఠధామాలకు, డంపింగ్ యార్డులకు ప్రభుత్వ అధికారుల ఆదేశం ప్రకారం అడ్వాన్స్ తీసుకున్నామని, 27 గ్రామపంచాయతీలో సర్పంచులు పనులు చేయడం అందరికీ తెలిసిన విషయమే. చాలా గ్రామ పంచాయతీల సర్పంచులు ఇంతవరకు అడ్వాన్స్ పేమెంట్ కట్టనేలేదని అయినా మేము మాకు రావలసిన చాలా బిల్లులు ఉన్నా పేమెంట్ చెల్లించామన్నారు. ఇప్పటికీ గ్రామపంచాయతీ నుండి నాకు రూ.4లక్షలు రావాలన్నారు. గత రెండేళ్ల క్రితం బళ్ళు అనే కాంట్రాక్టర్ ఉప్పునుంతల మండలానికి సంబంధించిన కొన్ని గ్రామపంచాయతీలలో నాకు తెలిసిన సమాచారం ప్రకారం 30 నుండి 40లక్షలు ఎస్‌బీఎం కింద బాత్రూంలు కట్టడానికి ప్రతి గ్రామపంచాయతీ నుండి చెక్కుల రూపకంగా సర్పంచులు, సంతకాలు చేసి ఎంపీడీవోకు ఇచ్చారన్నారు. ఇందులో చాలావరకు ఏ ఒక్క బాత్రూం కూడా నిర్మాణం చేయలేని ఇంతవరకు అధికారులు అతనిపైన ఏమాత్రం చర్య తీసుకోలేదన్నారు. ఏ ఒక్క సర్పంచ్‌పైన కూడా చర్య తీసుకోలేదు. మేము గ్రామంలో ముందుండి ప్రతి లబ్ధిదారునికి పైసలు ఇచ్చి పని చేపిస్తే దానిపైన కూడా బురద జల్లి మళ్లీ ఎలక్షన్‌లో గెలవాలని చూస్తున్నారని, ఏది ఏమైనా న్యాయస్థానం ఉంది మిమ్ముల దోషిగా నిలబెట్టే వరకు ఒక మహిళా సర్పంచ్‌గా విడిచి పెట్టనన్నారు. మండలంలో ఉన్న గ్రామ పంచాయతీల మీద, అధికారుల మీద నేను కూడా సమాచారం అడిగి తీసుకొని వారిపైన చర్య తీసుకునే విధంగా చూస్తానన్నారు.



హైదరాబాద్ చేరుకున్న మంత్రి జూపల్లి

కొల్లాపూర్ రూరల్ : తెలంగాణలో టూరిజం అభివృద్ధిలో భాగంగా పెట్టుబడులే లక్ష్యంగా సాగిన విదేశీ పర్యటనలో స్పెయిన్ రాజధాని మాడ్రిడ్‌లో ప్రఖ్యాతిగాంచిన ఎఫ్ఐటీయూఆర్-2024 పేరుతో జరిగిన అంతర్జాతీయ టూరిజం ట్రేడ్ ఫెయిర్‌లో పాల్గొన్న పర్యాటక, సంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పర్యటనను ముగించుకొని ఆదివారం స్పెయిన్ నుంచి శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకున్నారు. మంత్రికి పూల బొకేలతో స్వాగతం పలికారు.

బాధిత కుటుంబనికి పరమార్శ



కొల్లాపూర్ రూరల్ : కొల్లాపూర్ మండల కేంద్రంలో గల బోడబండతండా గ్రామపంచాయతీ ఎర్రగట్టు బొల్లారం గ్రామానికి చెందిన కదిరే పెద్ద నిరంజన్ మాతృమూర్తి కదిరే బిచ్చమ్మ శనివారం అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయాన్ని తెలుకున్న మాజీ జడ్పీటీసీ హనుమంత్ నాయక్ వెంటనే ఎర్రగట్టు బొల్లారం గ్రామానికి చేరుకొని బిచ్చమ్మ పార్థివదేహానికి పూలమాల వేసి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే వారి కుటుంబానికి ఎల్లవేళలా తోడుంటానని కుటుంబ సభ్యులకు హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సింధూజ రాముడు, ఉప సర్పంచ్ విష్ణు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

కష్టపడి చదివితేనే ఫలితం

- మెదక్ ఎస్పీని కలిసిన స్వేరో మహేశ్వరి



తిమ్మాజిపేట : ఏదైనా సాధించాలనుకుంటే కష్టపడి ఇష్టంతో చదవాలని అప్పుడే ఫలితాలు వస్తాయని మెదక్ జిల్లా ఎస్పీ బాలస్వామి అన్నారు. తిమ్మాజిపేట మండలం మరికల్ గ్రామానికి చెందిన స్వేరో ఫ్యామిలీ గిద్ద మహేశ్వరి విజయ్ కుమార్‌లు మెదక్ జిల్లా ఎస్పీని కలిసినట్లు వారు పేర్కొన్నారు. మహేశ్వరి యూపీఎస్సీ సివిల్ కోచింగ్ తీసుకుంటుండగా సివిల్‌పై అవగాహన అనుభవ జ్ఞానులైన నాగర్‌కర్నూలు జిల్లాకు చెందిన బాలస్వామి ఐపీఎస్ ప్రస్తుతం మెదక్ జిల్లా సూపర్డెంట్ ఆఫ్ పోలీస్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఐఏఎస్, ఐపీఎస్ కావాలని ఆశయంతో చదువుతున్నాను మహేశ్వరి ఎస్పీ దృష్టికి తీసుకువచ్చారు. కమిట్మెంట్‌తో చదివితే ఫస్ట్ లేదా సెకండ్ ప్రయత్నంలోనే సివిల్ సర్వీసెస్ సాధించవచ్చని ఆయన చెప్పారనీ ఐఏఎస్ ప్రిపరేషన్‌పై మహేశ్వరికి ఎస్పీ పలు సూచనలు సలహాలు ఇచ్చారని సంతోషం వ్యక్తం చేశారు.

నాటక ఉత్సవాలకు సభ్యత్వం తీసుకోవాలి



కందనూలు : జిల్లాలోని నాటక సమాజాలు మరింత సంఘటితమై సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు సమాజ సేవా కార్యక్రమాల్లో పాల్గొనాల్సిందిగా జిల్లా నాటక సమాజాల సమాఖ్య అధ్యక్ష కార్యదర్శులు పెబ్బేటి నిరంజన్, జీఎంఎస్ బ్రహ్మచారి పిలుపునిచ్చారు. తెలంగాణ జిల్లా నాటక సమాజాల సమాఖ్య జిల్లా సమావేశం స్థానిక సుబ్రమణ్య స్వామి ఆలయ ప్రాంగణంలో ఆదివారం పెబ్బేటి నిరంజన్ అధ్యక్షతన నిర్వహించారు. కాగా జిల్లా నాటక సమాజాల కోశాధికారి రఘునందన్ 9948551550 వద్ద సంస్థ సభ్యత్వం జిల్లాలోని అన్ని నాటక సమాజాలు ఫిబ్రవరిలోగా తీసుకొనవలసినదిగా కోరనైనది త్వరలో మూడు రోజులపాటు రంగస్థలం నాటక ఉత్సవాలు జిల్లా కేంద్రంలో నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో కందనూలు కళా సమితి ప్రెసిడెంట్ నరసింహారెడ్డి, మహిళా కార్యదర్శి రాగ లక్ష్మి జ్ఞాన వికాస భారతి సంయుక్త కార్యదర్శి శ్రీమతి కొన్యాల వెంకట్రావమ్మ, సత్యసాయి కళా మండలి ఉపాధ్యక్షులు సత్యనారాయణ, కోశాఅధికారి జగన్నాధం, వీరబ్రహ్మేంద్రస్వామి కళానాట్య మండలి సంస్థ కార్యదర్శి తిక్క బాలయ్య, జిల్లా నాటక సమాజ సమాఖ్య కోశాధికారి రఘునందన్ పాల్గొన్నారు.

సీఎంను కలిసిన నాయకులు..



వెల్దండ : తెలంగాణ రాష్ట్ర సీఎం ఎనుముల రేవంత్ రెడ్డిని నాగర్‌కర్నూలు జిల్లాకు చెందిన పలువురు ప్రముఖులు హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో ఆదివారం మర్యాద పూర్వకంగా కలిశారు. జిల్లాలోని వెల్దండ గ్రామ సర్పంచ్ యన్నం భూపతిరెడ్డి, జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, వంగూరు మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు సురేష్, ములుగు తహశీల్దార్ ప్రవీణ్ రెడ్డి, కాంట్రాక్టర్ శశిపాల్ రెడ్డి సీఎంను కలిసి శాలువాలతో సన్మానించి పుష్ప గుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. రేవంత్ రెడ్డి సీఎంగా గొప్ప పరిపాలనా దక్షుడుగా రాణించాలని వారు ఆకాంక్షించారు.

ప్రసాద్ చిత్రపటానికి ఎమ్మెల్యే నివాళి

తాడూర్ : మండలంలోని ఐతోల్ గ్రామంలో పీఈటీ ప్రసాద్ ఇటీవల మరణించారు. ఆదివారం వారి దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొని ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించి, బాధిత కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుల్ల రాజేష్ రెడ్డి పరమార్శిం చారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ నాయకులు, తదితరులు ఉన్నారు.

పుట్టినరోజు వేడుకలో కాంగ్రెస్ నాయకులు

కొల్లాపూర్ రూరల్ : కొల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని చౌటబెట్ల గ్రామానికి చెందిన పొడేళ్ల గాలయ్య మనవడు దేవాన్ష్ యాదవ్ పుట్టినరోజు వేడుకకు వారి కుటుంబ సభ్యుల ఆహ్వానం మేరకు ఆదివారం మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రధాన అనుచరులు కాంగ్రెస్ యువ నాయకులు వంగ రాజశేఖర్ గౌడ్ హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వంగ రాజశేఖర్ గౌడ్ వెంట నాయకులు, కార్యకర్తలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

సత్యం యాదవ్ కేసులో సీఐ సస్పెన్షన్

కందనూలు : నాగర్‌కర్నూల్ పోలీస్ స్టేషన్ నందు నమోదైనా మర్డర్ కేసు 386/2022 యూ/ఎస్ 302 ఐపీసీ కేసులో నిందితుడైన రామాటి సత్యనారాయణకు ఇంతకుముందు నాగర్‌కర్నూల్ సర్కిల్ సీఐగా పని చేసిన జక్కుల హనుమంతు, ఇప్పుడు కంగ్టి సర్కిల్ సంగారెడ్డి జిల్లా నందు విధులు నిర్వహిస్తున్నారు. ఇతనూ నింధితుడైన రామటి సత్యనారాయణకు సహకరించినట్టు ఇన్వెస్టిగేషన్‌లో తేలింది. కావున జక్కుల హనుమంతు సీఐని, ఐజీపీ తరుణ్ జోషి మల్టిజోన్-2 సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నాగర్‌కర్నూల్

సోమవారం | జనవరి 29, 2024 | www.navatelangana.com

వట్టెం వెంకన్న సన్నిధిలో ఎమ్మెల్యే



బిజినేపల్లి : మండలంలోని వట్టెం గ్రామంలో ఉన్న వెంకటేశ్వర ఆలయం ఆదివారం నాగర్‌కర్నూలు ఎమ్మెల్యే కుచుకుళ్ల రాజేష్‌రెడ్డి వట్టెం వేంకటేశ్వర స్వామి దర్శనం చేసుకున్నారు. దేవస్థాన యాజమాన్యం ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం దేవస్థాన వ్యవస్థాపక సభ్యులు సందడి ప్రతాప్‌రెడ్డి, చైర్మన్ అనంత నరసింహారెడ్డి, నిత్యాన్న ప్రసాద ట్రస్టు అధ్యక్షులు వాసా ఈశ్వరయ్య ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. అనంతరం దేవస్థాన అభివృద్ధి కమిటీ సమావేశం సందడి ప్రతాప్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవస్థాన అభివృద్ధికి, జిల్లాలో ఆధ్యాత్మిక సేవల విస్తరణకు తన వంతు సహకారం అందిస్తానన్నారు. అనంత నరసింహారెడ్డి, వాసా ఈశ్వరయ్యలు దేవస్థాన అభివృద్ధికి పలు ప్రతిపాదనలు చేశారు. దేవస్థాన అభివృద్ధి కార్యక్రమాలు, ఆదాయవ్యయాలపై సమీక్ష చేశారు. భక్తుల సౌకర్యార్థం పలు ప్రతిపాదనలకు సమావేశం తీర్మానం చేసింది. కార్యక్రమంలో సందడి నరేందర్‌రెడ్డి, దేవేందర్‌రెడ్డి, ఉమ్మడి జిల్లా వికాస తరంగిణి సమన్వయకర్త బండారు రాజశేఖర్, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, హకీం మురళీ, శ్రీరామ్‌రెడ్డి, సుబ్బారెడ్డి, సురేందర్‌రెడ్డి, మిదిదొడ్డి బుచ్చయ్య, వెంకట్ రెడ్డి, చంద్రారెడ్డి, గుబ్బ సత్యం, అమృత రెడ్డి పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్‌తో పొంచి ఉన్న 'ప్రమాదం'

- ట్రాన్స్‌ఫార్మర్‌కు కంచె ఏర్పాటు చేయాలి
- కనీస వసతులు కరువు
- పట్టించుకోని పాలకులు

నవతెలంగాణ-బల్మూరు





మండల కేంద్రం బల్మూరులో ప్రతి మంగళవారం జరిగే సంతలో విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదకరంగా ఉన్నదని ఎంతో కాలంగా సంబంధిత విద్యుత్తు అధికారులు గ్రామ పంచాయతీ వారికి తెలియజేసిన పట్టించుకోవడం లేదని గ్రామ ప్రజలు విచారం వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం జరిగే సంతలో గ్రామస్తులతో పాటు చుట్టు పక్కల గ్రామాల నుండి సంత చేసుకునేందుకు వస్తారు. సంత దాదాపుగా సాయంత్రం వేళల్లో మాత్రమే ప్రారంభమై రాత్రి 8గంటల వరకు జరుగుతుందని, ఈ సమయంలోనే కూలి పనికి వెళ్లినవారు సైతం సంత చేసుకునేందుకు వీలు పడుతుందని తెలిపారు. విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూతా కూడా వ్యాపారులు తమ వస్తువులను ఉంచుకుంటారని కొనుగోలు చేసేందుకు వెళ్లిన సమయంలో విద్యుత్తు ప్రమాదం జరిగే అవకాశం ఉందని విచారం వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత విద్యుత్తు శాఖ అధికారులు, గ్రామపంచా యతీ వారు స్పందించి ట్రాన్స్‌ఫార్మర్ కు చుట్టూతా ఫెన్సింగ్ చేయించాలని కోరుతున్నారు. ప్రతి మంగళవారం జరిగే సంతలో తై బజారు వారు బిల్లులు టెన్షన్‌గా వసూలు చేస్తారు. కానీ సంతలో కనీస వసతులు ఏర్పాటు చూడరని వ్యాపారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండల పరిధిలోని రామాజీపల్లి, అంబగిరి, అనంతవరం, గోదల్, నర్సాయపల్లి తదితర గ్రామాల నుండి వ్యాపారులు ప్రజలు సంతకు వస్తారని విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్‌కు తగిన విధంగా జాగ్రత్తలు తీసుకో వాలని కోరుతున్నారు. సంతకు చిన్న పిల్లలతో కూడా వస్తుంటారని ప్రమాదం జరగకముందే జాగ్రత్తలు తీసుకో వాలని కోరుతున్నారు. రాత్రి సమయంలో సంత నిర్వహిస్తున్న పట్ల సంత నిర్వహించేవారికి కనీస వసతులు కల్పించాలని మట్టిలో కాకుండా సీసీ రోడ్డు వేసినట్లయితే దుమ్ము ధూళి తక్కువగా ఉంటుందని, వినియోగదారులకు మంచి కూరగాయలను కూడా సరఫరా చేయవచ్చని వ్యాపారులు అభిప్రాయపడుతున్నారు. చికెన్, మటన్ దుకాణాలను నిర్వహించుకునేందుకు వేరువేరుగా షెడ్యూలను ఏర్పాటు చేసినట్లయితే సౌలభ్యంగా ఉంటుందని వారు అభిప్రాయపడుతున్నారు. గ్రామాల నుండి ఎద్దుల బండ్లపై, ఆటోలు వాహనాల ద్వారా కూరగాయలు ఇతర వస్తువులను తీసుకొస్తుంటామని వాటిని పార్కింగ్ చేసుకునేందుకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసినట్లయితే బాగుంటుందని వ్యాపారులు అభిప్రాయపడుతున్నారు. గ్రామ పంచాయతీ వారు, తైబజార్ నిర్వాహకులు స్పందించి సంతలో కనీస వసతులు కల్పించాలని వ్యాపారులు, ప్రజలు కోరుతున్నారు. సంబంధిత విద్యుత్తు అధికారులు గ్రామపంచాయతీ వారు తై బజారు నిర్వాహకులు స్పందించి సంతలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి ట్రాన్స్‌ఫార్మర్‌కు కంచెను ఏర్పాటు చేయాలని వ్యాపారులు, ప్రజలు కోరుతున్నారు.

'చేతులు కాలాక ఆకులు పట్టుకున్న చందంగా.. అనే సామెత కొన్ని యదార్థ సంఘటనలు చూస్తే నిజమనిపిస్తుంది. అవును అది ముమ్మాటికి తప్పే.. అని తెలిసినా తప్పుచేసి పట్టుబడిపోతారు కొందరు అధికారులు. ఇక అప్పుడు ఏం చేసినా వెనక్కి తీసుకోలేం కదా.. ఓ విచారం. ఫలానా రైతు తన చేనుకు విద్యుత్తు కంచె ఏర్పాటు చేసేది లేకుండే ఈ నష్టం జరిగేది కాదేమో.. అంటూ మరోచోట. అంత స్పీడుగా బైక్‌పై వెళ్లేది లేకుండే ప్రమాదం జరగకపోయేదేమో.. అయినా జరగాల్సిన నష్టం జరిగిపోయింది చేతులు కాలాక ఆకులు పట్టుకుంటే ఏం లాభం అంటూ మరెక్కడో విచార పోతుంటారు. ఇలాంటి ఎన్నో సందర్భాలు ప్రతి నిత్యం వింటున్నవే చూస్తున్నవే. కానీ ప్రమాదమని తెలిసినా సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు చూసి చూడనట్లు వ్యవహరించడం ఎంతవరకు సమంజసం. ప్రమాదం జరిగితే కానీ స్పందించరా? ముందు జాగ్రత్తలు తీసుకోరా? అంటూ మండల కేంద్రంలోని సంత బజారులో విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్ పట్ల ఆయా గ్రామాల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్న వైనం'. నవతెలంగాణలో...

74ఏళ్ల రాజ్యాంగంలో కుల నిర్మూలన జరగాలి : కేవీపీఎస్

- కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తుంది

నవతెలంగాణ-కందనూలు



జిల్లా కేంద్రంలోని ఆదివారం కేవీపీఎస్ ఆఫీసులో భారతదేశానికి స్వతంత్రం వచ్చి 74ఏండ్ల గణతంత్ర వేడుకలు జరుపుకుంటున్న వేళకుల నిర్మూలన జరగా లని కేవీపీఎస్ రాష్ట్ర అధ్యక్షులు జాన్‌వెస్లీ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని కేవీపీఎస్ మీటింగ్ హాల్‌లో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న అధ్యక్షతన 74ఏళ్ల రాజ్యాంగానికి ఎదురవుతున్న సవాళ్లు అని అంశంపై సెమినార్ నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేవీపీఎస్ రాష్ట్ర అధ్యక్షులు జాన్‌వెస్లీ హాజరై మాట్లాడుతూ భారతదేశానికి రాజ్యాంగాన్ని రచించి అందించి ప్రజాస్వా మ్య పాలన జరుగుతుందన్నారు. గణతంత్రం అంటే డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ సొంతమని మహాత్మా గాంధీకి ఎలాంటి సంబంధం లేదన్నారు. భారతదేశంతో పాటు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జాతీయ జెండా ఎగిరిన ఆ మహా పురుషుడు రెండున్నర సంవత్సరాలుగా కష్టపడి అన్ని తానై రచించిన భారత రాజ్యాంగానికి కమిటీలు 2008 మంది ఉన్నారని 16 సార్లు సవరణలు జరిగాయని బీజేపీ కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్చాలని మతోన్మాదులు తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. రాజ్యాంగ రచన కమిటీలు ఏడుగురు ఉన్నప్పటికీ మొదటి పేజీ నుండి చివరి పేజి వరకు రచించిన వ్యక్తి ఒక్క అంబేద్కర్ అని గుర్తు చేశారు. ప్రపంచ మేధావులలో మొదటి వ్యక్తి డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ వారన్నారు. ప్రపం చ వ్యాప్తంగా నేటి వరకు ఎక్కువ పుస్తకాలు అమ్ముడుపోయి చదివినై ఒకటి దాస్ క్యాపిటల్ గ్రంథం రెండు అంబేద్కర్ రచించిన కుల నిర్మూలన గ్రంథం అన్నారు. నేటికీ విద్య వైద్య ఆర్థిక రంగాలలో దళితులకు తీవ్రంగా అన్యాయం జరుగుతుం దని ఆరోపించారు. భారతదేశంలో కుల నిర్మూలన జరగాలంటే నేటి విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు చదువుకున్న వారు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జీవితంలో జరిగిన మూడు ఘట్టాలను అందరూ తప్పక చదవాలన్నారు. ఎడ్లబండి, మంచి నీళ్ల, విద్యలో అంబేద్కర్ ఎదుర్కొన్న కష్టాలను చూస్తే మనందరికీ కన్నీళ్లు రాక తప్పదన్నారు. అంబేద్కర్ స్ఫూర్తితో పుచ్చలపల్లి సుందరయ్య తెలుగు రాష్ట్రంలో కుల నిర్మూలన కోసం అనేక సామాజిక ఉద్యమాలు నడిపించారని వారు గుర్తు చేశారు. భారతదేశాన్ని ఏలుతున్న బీజేపీ ప్రభుత్వం భారత రాజ్యాంగం తుంగలో తొక్కి మనస్ఫూర్తిగా రాజ్యాంగాన్ని తీసుకువచ్చే ప్రయత్నం చేస్తుందని ఆరోపిం చారు. వర్ణ వ్యవస్థను నమ్మి మతోన్మాదులు భారత రాజ్యాంగంపై తప్పుడు ప్రచారం చేస్తూ తొలగించడానికి కుట్రలు జరుగుతున్నాయన్నారు. నేటికీ తెలం గాణలో సెంటు భూమిలేని దళితులు 68శాతం మంది ఉన్నారని చనిపోతే పూడ్చ డానికి స్మశాన వాటికలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. నేడు చదువుకుంటున్నా విద్యార్థుల మీద భారత రాజ్యాంగాన్ని కాపాడుకునే కర్తవ్యం ఉందని అందరూ రాజ్యాంగాన్ని క్షుణంగా చదివి కుల నిర్మూలన కోసం జరిగే పోరాటాలలో అంద రూ కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు. ఈ సెమినారులో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాస్, కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పులిజాల పరుశరాము లు, జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న, జిల్లా ఉపాధ్యక్షులు అనుమగల సత్యనారా యణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు బాలస్వామి పాల్గొన్నారు.

విజ్ఞానాన్ని అందించిన గొప్ప సంఘ సంస్కర్త సుబ్బయ్య : ఎమ్మెల్యే



నవతెలంగాణ-బిజినేపల్లి

60ఏండ్ల క్రితం గుడి, బడి స్థాపించి ఒక పక్క ఆధ్యాత్మిక భావన, మరోపక్క విజ్ఞానాన్ని అందించి సమాజాన్ని సంస్కరించిన గొప్ప సంఘ సంస్కర్త సుబ్బయ్య అని ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేష్ రెడ్డి అన్నారు. మండలంలోని పాలెంలోని ప్రభుత్వ ఎస్వీ డిగ్రీ కళాశాల ఆవరణలో ఆదివారం పాలెం విద్యా సంస్థల వజ్రోత్సవాలను పూర్వ విద్యార్థులు నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎలాంటి లాభాపేక్ష లేకుండా విద్యాదానం చేసి వేలాది కుంటుబాల్లో వెలుగు నింపిన సుబ్బయ్య మహనీయుడని కొనియాడారు. విద్యాతో పాటు ఈ ప్రాంత ప్రజలకు ఉపాధి అవకాశాల కల్పన పరిశ్రమల స్థాపన, వ్యవసాయ పరిశోధన వంటి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిన సబ్బుయ్యను ఆదర్శంగా తీసుకొని నియోజకవర్గ అభివృద్ధి పాటుపడుతానని అన్నారు. తోటలో పూసిన రంగు రంగుల పూవ్వుల్లా తోటపల్లి సుబ్రమణ్యం శర్మ స్థాపించిన విద్యాసంస్థల్లో విద్యాభ్యాసం చేసిన పూర్వ విద్యార్థులు వజ్రోత్సవాలకు రావడంలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం నాభూతో నా భవిష్యత్ అనేవిధంగా సాగింది. 1963 నుంచి 2023 వరకు చదువుకున్న పూర్వ విద్యార్థులు దశాబ్దాల తర్వాత కలుసుకున్నారు. ఆనాటి గురువులు మాట్లాడుతూ నాటి స్మృతులను, విద్యార్థులుగా చేసిన చిలిపి చేష్టలను గుర్తు చేసుకున్నారు. పలువురు పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ ఒకపూట తినడానికి కూడా లేని నిరుపేద కుటుంబాల్లో పుట్టి సుబ్బయ్య స్థాపించిన పాఠశాల, కళాశాల్లో చదువుకొని ఉన్నత స్థానాలకు ఎదగామని, జీవించి ఉన్నంత వరకు సుబ్బయ్య నిజమైన దేవుడని ఆయన సేవలను కొనియాడారు. అలాగే సుబ్బయ్య స్థాపించిన విద్యా సంస్థల పూర్వ వైభవానికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. వజ్రోత్సవాల నిర్వహణకు అహర్నిషలు కృషి చేసిన పూర్వ విద్యార్థల సంఘం అధ్యక్షుడు బుద్రయ్య, కార్యదర్శి మోహన్ బాబు, చీఫ్ వలంటీర్లు ఎంపీపీ శ్రీనివాస్ గౌడ, అనుపటి లక్ష్మీకాంత్, డార్టర్ అనుపటి మల్లికార్జున్, కాశిరెడ్డి, గోపాల్ రెడ్డి, మస్నరి శివుడు, గోపాలస్వామి, శ్రీనివాస్‌రెడ్డిలను పూర్వ విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు నెడనూరి దిలీపాచారి, రుక్మారెడ్డి, కాశమోని వెంకటయ్య, నారదాసు మహేష్, డేగ శేఖర్. లక్ష్మయ్య, పృద్వీరాజు రామకృష్ణ, కిషోర్, బంగారయ్య, కే.సుమన్, సందు యాదగిరి పాల్గొన్నారు.

పురుగుల మందు సేవించి వ్యక్తి మృతి

- కుటుంబ కలహాలే కారణం అంటున్న స్థానికులు
- అనుమానం పెనుభూతంగా మారి నిండు ప్రాణాన్ని బలితీసుకుంది
- వీధిన పడ్డ భార్య, ఇద్దరు పిల్లలు..

నవతెలంగాణ - ఊరుకొండ



ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగుల మందు తాగి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని రాచాలపల్లి గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు.. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలం రాచాలపల్లి గ్రామానికి చెందిన గౌరారం (డక్కలి) లక్ష్మమ్మ, ముత్యాలు దంపతుల రెండో కుమారుడు గౌరారం ఆనంద్(34) ఐసీఐసీ బ్యాంకులో వాచ్‌మెన్‌గా విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తల్లిదండ్రులు అంతకుముందే చనిపోవడం విచారకరం. గత కొన్ని సంవత్సరాల క్రితం సూర్యాపేట జిల్లాకు చెందిన సుస్మితను ప్రేమ వివాహం చేసుకున్నట్లు పేర్కొన్నారు. గౌరారం సుస్మిత ఆనంద్ దంపతులకు ఒక పాప, ఒక బాబు ఉన్నట్లు సమాచారం. శనివారం ఉదయం భార్యాభర్తల మధ్య చిన్నపాటి గొడవ ప్రారంభమైందని.. సుస్మిత అమ్మగారి ఊరైన సూర్యాపేట జిల్లా నుండి ఒక ఫోన్ నెంబర్ నుండి ప్రతినిత్యం ఫోన్ కాల్స్ రావడంతో ఆనంద్ ఆ ఫోన్ చేసింది ఎవరని నిలదీసినట్లు తెలిపారు. భార్యాభర్తల మధ్య ఫోన్ కాల్స్‌తో పెరిగిన అనుమానమనే పెనుభూతం ఆనంద్ మృతికి ప్రధాన కారణం అయినట్లు వారు తెలిపారు. గొడవ పడిన భార్య సుస్మిత తమ పుట్టింటికి సూర్యాపేట జిల్లాకు వెళ్లడంతో.. తీవ్ర మనస్థాపానికి గురైన ఆనంద్ భార్య సుస్మిత ఫోన్ కాల్స్ చేసిన వ్యక్తి దగ్గరికి వెళ్లి ఉండవచ్చని తీవ్ర అనుమానానికి గురై ఇంట్లో ఎవరూ లేని సమయంలో గుళికల మందు తాగి అపస్మారక స్థితిలో పడి ఉన్నట్లు కుటుంబీకులు, స్థానికులు తెలిపారు. ఆది వారం ఉదయం 8 గంటలు దాటిన ఆనంద్ ఇంటి తలుపులు తెరవకపోవడంతో ఇరుగు పొరుగు వారు వచ్చి తలుపులు తెరవడంతో ఆనంద్ పురుగుల మందు సేవించి అపస్మారక స్థితిలో ఉన్న ఆనంద్ కల్వకుర్తి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి ప్రాథమిక చికిత్స నిర్వహించిన అనంతరం అక్కడికక్కడే మృతి చెందినట్లు వారు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు ఏఎస్ఐ తెలిపారు. ఆత్మహత్య చేసుకుని మృతి చెందిన ఆనంద్ అన్నగారైన గౌరారం గోపాల్ తన తమ్ముడి చావుకు అతని భార్య సుస్మితనే ప్రధాన కారణమై ఉండొచ్చని, సుస్మితపై అనుమానం ఉన్నట్లు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుగుతున్నట్లు ఏఎస్ ఐ తెలిపారు. ఓ ఫోన్ కాల్ పచ్చని కాపురంలో నిప్పులు పోయడమే కాక ఓ నిండు ప్రాణాన్ని బలితీసుకుంది. దీంతో మృతుడి భార్య ఇద్దరు పిల్లలు వీధిన పడ్డారని కుటుంబ సభ్యులు బంధువులు రోదించిన తీరు పలువురిని కండతడి పెట్టించింది. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వమే అన్ని విధాలుగా ఆదుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.



పార్లమెంట్ అభ్యర్థిగా రాము ప్రకటించాలి

బిజినేపల్లి : మండల కేంద్రంలో ఎంపీడీవో ఆఫీస్‌లో ఆదివారం ప్రెస్‌మీట్ నిర్వహించి సురేందర్ యాదవ్ ఎన్ఎస్‌యూఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమంతో పాటు రాష్ట్రంలో కాంగ్రెస్ అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తూ యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షునిగా కొనసాగుతున్న కొడిదల రాముకు ఎస్సీ పార్లమెంటు స్థానమైన నాగర్‌కర్నూలు అభ్యర్థిగా కాంగ్రెస్ టికెట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. సేవా కార్యక్రమాలతో పాటు పార్టీని పార్లమెంటు పరిధిలో అధికారంలోకి తీసుకువచ్చేందుకు ఆయన నిరంతరం పని చేశారు. కార్యక్రమంలో అభిరం, శ్రీకాంత్, పరమేష్ పాల్గొన్నారు.

మహనీయుల ఆశయ సాధనే లక్ష్యంగా పనిచేద్దాం : ఎమ్మెల్యే



బిజినేపలి : మహాత్మా జ్యోతిబా పూలే, డాక్టర్ బీఆర్.అంబేద్కర్ ఆశయాల సాధనే లక్ష్యంగా కలికట్టుగా గ్రామాల అభివృద్ధికి పాటుపడదామని ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేష్ రెడ్డి అన్నారు. మండలంలోని శాయిన్‌పల్లిలో ఆదివారం నూతన గ్రామ పంచాయతీ భవనాని ప్రారంభించి మాట్లాడారు. గత ప్రభుత్వంలో నాయకులు ఒంటే ద్దు పోకడతో స్వలాభం కోసం పనిచేశారని విమర్శించారు. అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా ప్రణాళికబద్ధంగా అభివృద్ధి కార్యక్ర మాలు చేపట్టి ప్రజలకు సేవలు చేస్తానన్నారు. నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యల నివృతికి ప్రత్యేక నిధులు తీసుకొస్తానన్నారు. నూతన గ్రామ పంచాయతీ భవనాని నిర్మాంచేందుకు ఎంతో కృషి చేసిన సర్పంచ్ మస్ప్యారి అవంతి శంకర్లను ఆయన అభినందించారు. గ్రామాభివృద్ధి కోసం పరితపించే మహిళ అవంతి సర్పంచ్‌గా ఉండడం గ్రామస్తుల అదృష్టమన్నారు. కార్యక్రమం లో జెడ్పీటీసీ తూం హరిచరణ్ రెడ్డి, కౌన్సిలర్ కావలి శ్రీను, సర్పంచ్లు వెంకట స్వామి, అమృత్‌రెడ్డి, సుదర్శన్‌గౌడ్, మిదె శ్రీశైలం, ఉపసర్పంచ్ మిద్దె రాములు, నాయకులు గంగనమోని తిరుపతయ్య, కర్నాటి తిరుపతయ్య, మిద్దె మల్లేష్, నగేష్, నసీర్, వెంకటేష్‌గౌడ్, వాల్యానాయ రామచందర్, డీఈ గోవిందా నాయ క్, ఎంపీడీఓ కృష్ణయ్య, ఎంపీఓ రాములునాయక్, ఏఈ మహేష్ ఉన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
నారాయణపేట-గద్వాల
సోమవారం | జనవరి 29, 2024 | www.navatelangana.com

క్యాలెండర్ల ఆవిష్కరణ



ధన్వాడ : మక్తల్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో తెలంగాణ ఎరుకల సంఘం నారాయణపేట జిల్లా క్యాలె ండర్‌ను మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి చేతుల మీదుగా ఆదివారం ఆవిష్క రించారు. ఈ సందర్భంగా ఎరుకల కులస్తులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. అలాగే నవతెలంగాణ క్యాలెండర్ ఆవిష్క రణను ముక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి చేతుల మీదుగా ఆవిష్క రించారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట జిల్లా అధ్యక్షులు పాతపల్లి నరసింహ, జిల్లా ఉపాధ్యక్షులు , కౌన్సిలర్ మొగులప్ప ,కున్సీ హనుమంతు, రుద్ర సముద్రం వెంకటయ్య ,కర్నే వెంకటయ్య , ఆశప్ప తదితరులు పాల్గొన్నారు.

మల్లురవి ప్రమాణ స్వీకారంలో..

ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ నాయకులు



ధరూరు : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఢిల్లీలో ప్రత్యేక ప్రతినిధిగా డాక్టర్ మల్లు రవి ఢిల్లీలోని ప్రమాణ స్వీకారోత్సవానికి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయ కుడు, ఉమ్మడి పాల మూరు జిల్లా ఎమ్మెల్యేలు మెగారెడ్డి, అనిరుధ్ రెడ్డి, వంశీకృష్ణ, కుచుకుళ్ల దామో దర్ రెడ్డి, గద్వాల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తిరుపతయ్య లు మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందించి మిఠాయి తినిపించి శుభాకాంక్షలు తెలిపారు.

పలు ప్రభుత్వ పాఠశాలల్లో..

ఇన్‌చార్జీలే దిక్కు..!

- ఉపాధ్యాయుల కొరత
- ఆందోళనలో విద్యార్థులు
- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు
- 2002 - 2003 పదో తరగతి ఫలితాల్లో గట్టు మండలం వెనకంజ



గట్టు : విద్యలో వెనుకబడిన మండలం ఏదంటే మొట్టమొదటిసారిగా గుర్తుకొచ్చేది గట్టు మండలం. గట్టు పేరు వింటేనే విద్యలోని వెనుకబడిన మండలమని అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రతి సమావేశంలో చెప్తున్నారే తప్పా.. విద్య వ్యవస్థను మాత్రం ముందుకువెళ్లడంలేదని విద్యావంతులు పేర్కొం టున్నారు. గట్టు మండలంలో మొత్తం 48 పాఠశాలలు ఉన్నాయి. ఇందులో ప్రాథమిక పాఠశాలలు 34 , యూపీఎస్ పాఠశాలలు ఐదు , ఎంపీహెచ్ఎస్ పాఠశాలలు రెండు, జెడ్.పీ.హెచ్.ఎస్‌లు 7 వీటితో పాటు మండలంలోని ఒకటి కేజీబీవీ , రెండోది సంక్షేమ గురుకుల పాఠశాల ఒకటి ఉన్నాయి. మండలంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో ఏడు పాఠశాలనే అందులో ఆరు పాఠశాలలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులుగా వ్యవహరిస్తున్నారు. దాదాపు గత కొన్ని సంవత్సరాల నుంచి ఇన్చార్జి హెచ్ఎంలుగానే జిల్లా ఉన్నత పాఠశాలలు కొనసాగుతున్నాయి. దీనికి తోడు మండల విద్యాధికారి కూడా ఇన్చార్జిగానే వ్యవహరిస్తున్నారు. ఆలూరు జిల్లా పరిషత్ పాఠశాల హెడ్మాస్టర్‌తో పాటు మల్దకల్ మండలం ఇన్చార్జీతోనే కొనసాగుతుంది. ఇలాగే ఉంటే గట్టు మండలంలో విద్యా వ్యవస్థ ఎలా ముందుకు సాగుతుందని మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అంతేకాకుండా ఉన్న జిల్లా పరిషత్ పాఠశాలలో అందులో ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉందని, ఒక సబ్జెక్టుకి ఉన్న టీచర్ ఇంకో సబ్జెక్టుకి ఉపాధ్యాయులు లేక విద్యార్థులు నాన్న ఇబ్బందులు పడవలసిన పరిస్థితి ఏర్పడు తుంది. మరో రెండు నెలల్లో 10వ తరగతి పరీక్షలు ప్రారంభమవుతున్నాయి.. కానీ ఇప్పటివరకు కూడా సెలబస్ పూర్తికాక విద్యార్థులు నానా ఇబ్బందులు పడుతున్న పరిస్థితి. కొన్ని పాఠశాలలో నలుగురు లేక ఐదు మంది ఉపాధ్యాయులు మాత్రమే ఉన్నారు . ఇలా ఉంటే విద్యార్థులు ఏ విధంగా చదివి మంచి మార్కులు ఏ విధంగా సాధిస్తామని విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఏ పాఠశాలలో కూడా పూర్తి స్ట్రెంత్ లేక పాఠశాలలకు వెళ్లకుండా వలసలు వెళ్లే పరిస్థితి ఏర్పడుతుంది. అంతేకాకుండా పాఠశాలలకు ఎందుకు వెళ్లాలని పొలం పనులకు తదితర పనులకు వెళ్లవలసిన పరిస్థితి లేకపోలేదు. ఇలాగే ఉంటే గట్టు మండలం విద్యా వ్యవస్థ దారుణంగా పడిపోతుంది . 2002 - 2003 విద్య వ్యవస్థ గట్టు మండలం అతి దారుణంగా పడిపోయింది. కొన్ని పాఠశాలలో 20శాతం, 23 శాతం మాత్రమే ఫలితాలు వచ్చాయి. అయినా ఇక్కడున్న అధికారులు ప్రజా ప్రతినిధులు చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు లేకపోలేదు. కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను ఏర్పాటు చేస్తామని ప్రభుత్వాలు అధికారులు చెప్తా ఉన్నా. ఇక్కడ మాత్రం విద్య వ్యవస్థ పూర్తి గాడి తప్పింది. ఇప్పటికైనా కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఒకసారి గట్టు మండలం విద్యకు సహకరించాలని గట్టు మండల ప్రజలు కోరుతున్నారు. ఇన్చార్జీలుగా ఉన్న ప్రధానోపాధ్యాయులు వీరికి పాఠశాలతో పాటు కాంప్లెక్స్ లోనున్న కొన్ని పాఠశాలలు చెప్పారు. వాటిని తనిఖీ చేయాలి కానీ పాఠశాల ఒత్తిడీ వల్ల ఆ పాఠశాలను ఎప్పుడు తనిఖీ చేస్తారో కూడా ఎవరికి అర్థం కాని పరిస్థితిలో ఉన్నారు. గట్టు మండలాన్ని ఎవరు ముందుకు తీసుకువెళ్తారని చర్చనీయంగా మారింది. రాష్ట్రాలు మారిన జిల్లాలు మారిన మండలాలు మారిన ఇక్కడ అధికారులు మారిన ఎవరు మారిన విద్యా వ్యవస్థ మాత్రం ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా పాఠశాలల పరిస్థితి నెలకొంది. కనీసం మండల అధికారిని కూడా నియమించకపోవడం కొసమెరుపు. ఇప్పటికైనా ప్రజాప్రతి ని ధులు, ఉన్నతాధికారులు స్పందించి ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్య లను పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని మండల ప్రజలు కోరుతున్నారు.

చదువులో మండలం వెనుకంజ..



పాఠశాలల్లో సరైన సౌకర్యాలు లేక పోవడంతో గట్టు మండలంలో చదువులో వెనుకంజలో ఉంది. గట్టు మండ లంలో ఉపాధ్యాయుల కొరత తీ వ్రంగా ఉంది. పూర్తిస్థాం యిలో ఉపాధ్యాయులను నియమించాలి.

- వీవీ. నర్సింహులు ,సీఐటీయూ జిల్లా కార్యదర్శి.

దేశవ్యాప్త సార్వత్రిక..

సమ్మెను జయప్రదం చేయండి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ. వెంకటస్వామి



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా , కార్మిక , రైతు, వ్యవసాయ కూలీల వ్యతిరేక విధానాలకు నిరసనగా జాయింట్ ప్లాట్ ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో వచ్చేనెల ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ వెంకటస్వామి జిల్లా కార్మికులకు పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక సీఐటీయూ జిల్లా కార్యాలయంలో ఆల్ ట్రేడ్ హమాలీ యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన జిల్లా కమిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం గత పది సంవత్సరాల పాలనా కాలంలో అనేక ప్రజా,కార్మిక,వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్నదని విమర్శించారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించకుండా , నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెంచి ప్రజల ఆదాయాన్ని వినియోగాన్ని తగ్గించి సాగు రంగాన్ని తీవ్ర సంక్షోభంలోకి నెట్టివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 44 చట్టాలను నాలుగు లేబర్ కోట్లుగా విభజించి కార్మికుల హక్కులను కాలరాసిందని, కనీస వేతనాలు అమలు చేయకుండా వారిని ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. అసంఘటిత రంగ కార్మికులకు సౌకర్యాలు కల్పించకుండా, గుర్తింపు కార్డులు ఇవ్వకుండా , పని ప్రదేశాలలో భద్రత సౌకర్యాలు కల్పించకుండా , ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించకుండా ప్రత్యేక అడ్డాలు ఏర్పాటు చేయకుండా కార్మికుల శ్రమను దోపిడీకి గురి చేస్తుందని అన్నారు. అసంఘటిత రంగంలో పనిచేసే కార్మికులకు సమగ్ర చట్టాన్ని తీసుకురావాలని డిమాండ్ చేశారు. సంపాదన సృష్టిస్తున్న కార్మిక వర్గానికి ఉత్పత్తి ఫలాలు దక్కడం లేదని, ఉత్పత్తి ప్రక్రియలో పాల్గొన్న శ్రామికుల నిజ వేతనాలు 20శాతం తగ్గిపోయాయని, కార్మికులు తాము సంపాదించిన ఆదాయంలో అధిక మొత్తంలో నిత్యావసర వస్తువులు, విద్య , వైద్యానికే ఖర్చు చేస్తూ తమ జీవన ప్రమాణాన్ని కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు . అసంఘటితరంగా కార్మికులకు యూనివర్సల్ సోషల్ సెక్రెటరీ స్కీమ్‌ను ప్రవేశపెట్టి వారికి నెలకు రూ.7,500 ప్రభుత్వమే ఇవ్వాలని డిమాండ్ చేశారు. శ్రామికులు పని చేస్తున్న సందర్భంగా ఏవైనా ప్రమాదాలు జరిగితే మరణాలు సంభవిం చినప్పుడు ఆదుకునేందుకు సమగ్ర ప్రత్యేక నిధిని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పేర్ నర్సింహా , ఆల్ హమాలీ ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షు కార్యదర్శులు నర్సింహులు , ఈశ్వర్ , కమిటీ సభ్యులు బాలు , ఆంజనేయులు ,మాలిక్ భాష, సవరన్న , రంగన్న తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

- ఉపసర్పంచ్ వెంకటేష్‌గౌడ్



ఊట్కూర్ : క్రీడాలు మానసికోల్లాసాన్ని ఇస్తాయని ఓబ్లాపూర్ ఉపసర్పంచ్ వెంకటేష్‌గౌడ్ అన్నారు. ఆదివారం మండలంలోని ఓ బ్లాపూర్‌లో కాంగ్రెస్ పార్టీ నాయకులు,ఉపసర్పంచ్ వెంకటేష్‌గౌడ్ అంజప్ప ఆధ్వర్యంలో యువకులకు క్రికెట్ కిట్ పంపిణీ చేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడల్లో రాణించి గ్రామానికి, తల్లిదండ్రులకు పేరు తీసుకు రావాలని క్రీడాకారులకు సూచించారు. క్రీడల్లో యువకులు ఉన్నత స్థానాలకు ఎదిగి జాతీయ, అంతర్జాతీయ క్రీడాలో పాల్గొనాలని, అందుకు క్రీడాకారులు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య గౌడ్, శివశంకర్ , వార్డు సభ్యులు గోవిందు , బాలప్ప, మహేష్ , వెంకటేష్ గౌడ్,శంకరప్ప, క్రీడాకారులు , యువకులు తదితరులు పాల్గొన్నారు.

మక్తల్ ఎస్సైగా వై. భాగ్యలక్ష్మిరెడ్డి



ఊట్కూర్ : మక్తల్ నూతన ఎస్సైగా వై.భాగ్యలక్ష్మిరెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఇంతకు ముందు మహబూబ్‌నగర్ జిల్లా డీటీసీ ట్రైనింగ్ సెంటర్ నుంచి బదిలీపై మక్తల్‌కు వచ్చారు. ఇంతకు ముందు ఇక్కడ వి ధులు నిర్వర్తించిన ఎస్సై పర్వతాలు నారాయ ణపేట ఎస్పీ కార్యాలయానికి బదిలీ అ య్యారు. ఈ సందర్భంగా నూతన ఎస్సై వై భాగ్యలక్ష్మి రెడ్డి మాట్లాడుతూ మక్తల్ మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలు పరిష్క రానికి కృషి చేస్తానని అన్నారు. అత్యవసర సమయంలో ప్రజలు తమను సంప్రది ంచాలని సూచించారు. అక్రమ వ్యాపారాలు చేసే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

నూతన ఎస్సైని కలిసిన నాయకులు..

మక్తల్ పోలీస్ స్టేషన్‌లో నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన వై భాగ్య లక్ష్మి రెడ్డిని ఆదివారం కాంగ్రెస్, బీజేపీ నాయకులు మర్యాద పూర్వ కంగా వేర్వేరుగా కలిసి బొకే అందజేశారు. అలాగే బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బీ. కొండయ్య, బీజేపీ నాయకులు ఎస్ఐని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. అదేవిధంగా బదిలీపై వెళ్లిన ఎస్సై పర్వ తాలును శాలువాతో సన్మానించారు.ఆయా కార్యక్రమాల్లో సంగంబండ సర్పంచ్ కేశవరెడ్డి, కాంగ్రెస్ నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి ,రహీం పటేల్ , వల్లంపల్లి మధు , నీలాగౌడ్, రంజిత్ రెడ్డి, ఎంపీటీసీ బలరాం రెడ్డి , బీజేపీ కన్వీనర్ కర్ని స్వామి, బీజేపీ మోర్చా జిల్లా అధ్యక్షులు నర్సింహారెడ్డి , బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లూరి నాగప్ప, మక్తల్ టౌన్ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి , జనరల్ సెక్రెటరీ సత్య , శీను కురువ లింగం , బీజేవైఎం నాయకులు రాజాగౌడ్ గార్లపల్లి అంజి, టప్ప శీను తదితరులు పాల్గొన్నారు.



అధ్వానంగా రోడ్లు ..!

- ఇబ్బందుల్లో వాహనదారులు
- పట్టించుకునేవారు కరువు



గట్టు : మండలంలోని పలు గ్రామాల రోడ్లు అధ్వానంగా మారాయి. దీంతో గట్టు మండలంలోని వివిధ గ్రామాల్లో నుంచి మండల కేంద్రానికి , గద్వాల జిల్లా కేంద్రానికి వెళ్లేందుకు ప్రతిరోజు నరకం చూడాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని మండల ప్రజలు వాపోతున్నారు. మండల కేంద్రానికి వివిధ గ్రామాల నుంచి రోజు బ్యాంకు పనులు, తహసీల్దార్ , ఎంపీడీవో, పోలీస్ స్టేషన్ , ప్రభుత్వ ఆసుపత్రికి తదితర పనుల నిమిత్తం విధిగా గ్రామాల నుంచి మండల కేంద్రానికి, జిల్లా కేంద్రానికి ప్రజలు రాక పోకలు కొనసాగిస్తుంటారు. కానీ రోజురోజుకు రోడ్లు అధ్వానంగా మారడంతో వాహనదారులు, ప్రయాణికులు పలు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి దాపురించింది.మండలకేంద్రం నుంచి వివిధ ప్రాంతాలకుప్రజలు రాకపోకలు కొనసా గిస్తుంటారు. అలాగే రాయచూరు - గద్వాల్ - ఐజ - కర్నూల్ - మహబూబ్‌నగర్ వంటి ప్రాంతాలకు వెళ్లాలంటే చాలా ఇబ్బందిగా మారింది. గత పది సంవత్సరాల నుంచి రోడ్లు ప్రతిరోజు అధ్యయనంగా మారుతుంది. అత్యవసర సమయాల్లో ఒక్కోసారి ప్రాణాల పోయే పరిస్థితి ఏర్పడుతుంది. 10 నిమిషాల్లో వెళ్లే దారి కూడా గంటల సమయం పడుతుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీసం కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం గట్టు ప్రాంతంలోని రోడ్లు బాగు చేయాలని గట్టు మండల ప్రజలు కోరుతున్నారు. ఏ గ్రామానికి వెళ్లిన రోడ్లు గుంతలు గుంతలుగా మారాయని, దీనికి తోడు భరతమాల్ రోడ్డు పనులు జరుగుతుండటంతో టిప్పర్లు తిరుగుతున్నాయి. దీంతో రోడ్లు అధ్వానంగా మారాయని వాపోయారు. అధికారులు స్పందించి రోడ్లను పరిశీలించి రోడ్డు వేయాలనే ఆలోచన కూడా లేకపోవడం విడ్డూరంగా ఉందని మండల ప్రజలు అంటున్నారు. గట్టు మండలంలోని 27 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. మండల కేంద్రానికి చేరుకోలంటే రోడ్లు బాగోలేక పలు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. అధికారులు స్పందించాలని ప్రజలు కోరుతున్నారు.

ఇబ్బందులు తప్పడంలేదు..



రోడ్లు అధ్వానంగా మారడంతో పలు ఇబ్బందులు ఎదుర్కొవాల్సిన పరిస్థితి నెలకొంది. సొంతపనుల నిమిత్తం మండల కేంద్రంకు రావా లంటే ప్రతిరోజు నరకం చూడాల్సిందే. కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం అయిన రోడ్లు బాగు చేయాలి

- నరసింహ, సీఐటీయూ జిల్లా కార్యదర్శి.



స్కీం వర్కర్లను ..

ప్రభుత్వఉద్యోగులుగా గుర్తించాలి : సీఐటీయూ

నారాయణపేటటౌన్ : బడుగు, బలహీన వర్గాలకు సేవలందిస్తున్న ఐసీడీఎస్, ఎన్ఆర్ హెచ్ఎం పథకాలలో పనిచేస్తున్న అంగన్వాడీ, ఆశాలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు జీ.వెంకట్రామా రెడ్డి, జిల్లా కార్యదర్శి బాల్‌రామ్ డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశమునకు సీఐటీయూ జిల్లా నాయకులు జోషి అధ్యక్షత వహించారు. ఈ స్కీంలకు బడ్జెట్ పెంచి బలోపేతం చేయాలని కోరారు. 45వ లేబర్ కమిషన్ సిఫారసుల మేరకు స్కీములో పనిచేసే కార్మికులందరినీ కార్మిక చట్టం కిందికి తీసుకొని రావాలని వారికి కనీస వేతనం, పీఎఫ్ ,ఈఎస్ఐ, పింఛన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. గ్రాట్యువిటీ అమలు చేయాలన్నారు. ఫిబ్రవరి16న నిర్వహిస్తున్న దేశ వ్యాప్తంగా సమ్మె11 జాతీయ కార్మిక సంఘాలు , 56 రైతు సంఘాల వేదిక సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో జరుగుతున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగనవాడీ యూనియన్ జిల్లా నాయకులు పుష్ప, కళావతి, అమృతమ్మ, ఆశా యూనియన్ నాయకులు జిల్లా అధ్యక్షులు బాలమణి, రాధిక, సత్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

పోటీతత్వం పెంచడానికి టాలెంట్ టెస్టులు

- తపస్ జిల్లా అధ్యక్షులు శేర్‌కృష్ణారెడ్డి



నారాయణపేటటౌన్ : విద్యార్థులు టాలెంట్ టెస్టులలో పాల్గొనడం వల్ల పోటీతత్వం పెరుగుతుందని తపస్ జిల్లా అధ్యక్షులు, పుసల్ పహడ్ టాలెంట్ టెస్ట్ నిర్వాహకులు శేర్ కృష్ణరెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో పూసల్ పహడ్ ట్యాలెంట్ టెస్ట్ కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం మాట్లాడుతూ గత 22సంవత్సరాల క్రితం డివిజన్ స్థాయిలో 10వ తరగతి విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన టెస్ట్ ప్రస్తుతం జిల్లా స్థాయిలో నిర్వహి స్తున్నట్లు తెలిపారు. 2023-24 విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదువుతున్న తెలుగు, ఇంగ్లీష్ మీడియం విద్యార్థుల కోసం 20వ సారి పరీక్ష ఏర్పాటు చేశామని అన్నారు. ప్రతి సంవత్సరం మాదిరి గానే ఈ ఏడాది పూసల్ పహడ్ టాలెంట్ టెస్ట్ ను ఫిబ్రవరి 11వ తేదీ న జిల్లాలోని అన్ని మండలకేంద్రాల్లో పరీక్ష సెంటర్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రెం డు దశాబ్దాలుగా జిల్లా వ్యాప్తంగా విద్యార్థుల్లోని ప్రతిభను వెలికి తీయుటకు ఈ టాలెంట్ టెస్ట్ నిరాటంకంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దీన్ని విద్యా ర్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతి సంవత్సరం ఈ టెస్ట్ విజయవంతంగా నిర్వహించుటకు అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యాభిమానులు పూర్తి సహకారం అందిస్తున్నారని, ఈ సహకారం ఇలాగే కొనసాగాలని కోరారు. ఈ టెస్ట్‌ను సద్వినియోగం చేసు కునేలా విద్యార్థులను ప్రోత్సహించాలని ప్రతి పాఠశాల ఉపాధ్యాయ బృందా నికి విన్నవించారు. కార్యక్రమంలో నర్సింలు, నారాయణరెడ్డి, కృపాకర్ రెడ్డి, శ్రీనివాస్, రామిరెడ్డి, బసవరాజ్ ,భాస్కర్ రెడ్డి ,నర్సిరెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ ఎన్నిక





మదనాపురం : మండలంలోని దంతనూర్ గ్రామ కాంగ్రెస్ కమిటీని ఆ పార్టీ మండల అధ్యక్షులు గజ్జల నాగన్న అధ్వర్యంలో కార్యకర్తలు ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వేముల వెంకటన్నతో పాటు మరి కొందరిని కమిటీ సభ్యులని ఎన్ను కున్నారు.అలాగే మహిళా కమిటీని కూడా మహి ళలందరూ కలిసి ఎన్నుకున్నారు. గ్రామ పార్టీ బలో ఎతం కోసం అహర్నిశలు కృషి చేస్తు ప్రభుత్వ పథకా లను ప్రజలకు వివరించి చైతన్య పరుస్తామని నూ తన కమిటీ సభ్యులు తెలిపారు. నియోజకవర్గ వడ్డెర సంఘం అధ్యక్షులు వడ్డే కృష్ణ వారిని శాలువాలతో సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాజవర్ధన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ గుగ్గిళ్ళ రాములు, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆలయానికి విరాళం అందజేత

గట్టు : మండలం చాగదోన గ్రామంలో ఆదివారం బసవన్న దేవాలయానికి జాతీయ కాంగ్రెస్ కేకేసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుమ్మలపల్లి రవి నాయుడు చాగదోన గ్రామానికి వెళ్లి బసవన్నను దర్శించుకుని, కమిటీ సభ్యులకు రూ.10,000/లను విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీను, రాము, భీమేశ్, కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



పెబ్బేర్‌లో శ్రీరామ్ యూత్ కమిటీ ఎన్నిక



పెబ్బేరు : పెబ్బేరు పట్టణంలో ఆదివారం శ్రీరామ మందిరం ఆలయ ప్రాంగణంలో శ్రీరామ యూత్ సర్వసభ్య సమావేశం నిర్వహించి నూతన కమిటీని ఎన్ను కున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. వైనమోని శ్రీకాంత్ యాదవ్ ని నూతన అధ్యక్షునిగా ఎన్నుకున్నారు .అదేవిధంగా ప్రధాన కార్యదర్శిగా లిబజార్ రవికుమార్‌లిని ఎన్నుకోవడం జరిగింది. శ్రీరామ్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించేటువంటి వివిధ సాంస్కృతిక కార్యక్రమాలకు సలహా దారులుగా లిమధుసూదన్ రెడ్డిలి ని, లివైనమోని కృష్ణలి ని, లికటికల రాముడులి లను ఉన్నారు. నూతన కమిటీ ఎన్నిక పట్ల శ్రీరామ్ యూత్ సభ్యులు హర్షం వ్యక్తం చేయడం జరిగింది.ఈ కార్యక్రమాని ఉద్దేశించి శ్రీరామ్ యూత్ నూతన అధ్యక్షుడు లివైనమోని శ్రీకాంత్ యాదవ్‌లి మాట్లాడుతూ పెబ్బేరు పట్టణంలో నిర్వహించే టువంటి వివిధ సామాజిక కార్యక్రమాలలో, యువతకు ఉపయోగపడే అనేకమైనటువంటి కార్యక్రమాలు నిర్వహించేందుకు శ్రీరామ్ యూత్ ఎల్లప్పుడు ముందుకు ఉంటుందని, నన్ను అధ్యక్షుడు గా ఎన్నుకున్నందుకు ప్రతి ఒక్క శ్రీరామ్ యూత్ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని నూతన అధ్యక్షులు లివైనమోని శ్రీకాంత్ యాదవ్‌లి తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నారాయణపేట
సోమవారం | జనవరి 29, 2024 | www.navatelangana.com

ఆర్టీసీ బస్సు ఢీకొని ఇద్దరు యువకులు దుర్మరణం

నవతెలంగాణ - తిమ్మాజిపేట

తిమ్మాజిపేట మండలం మరికల్ వద్ద ఘోర ప్రమాదం జరిగింది పోలీసులు స్థానికుల వివరాల మేరకు మరికల్ గ్రామ సమీపంలోని స్వాగతం కమాన్ వద్ద ఆదివారం రాత్రి ఆర్టీసీ బస్సు ను ఢీకొని ఇద్దరు యువకులు మృతి చెందారు. జడ్చర్ల మండలం చర్లపల్లి కి చెందిన హర్షవర్ధన్ గౌడ్(20) చంద్రశేఖర్ అలియాస్ చందుగౌడ్ (23)లు ఒక వ్యక్తిని మరికల్ గ్రామంలో దింపడానికి మోటార్ సైకిల్ పై వచ్చి తిరిగి గ్రామానికి వెళ్తుండగా ఎదురుగా వస్తున్న బస్సు ఢీకొట్టడంతో అక్కడికక్కడే తీవ్రంగా గాయపడగా జడ్చర్ల లోని ఒక ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. అయితే ప్రమాదం ఎలా జరిగిందన్నది ఎవరు స్పష్టంగా చెప్పలేకపోతున్నారు. ఇంటి నుంచి బయలుదేరిన నిమిషాల వ్యవధిలో ఇద్దరు చనిపోవడంతో ఆ కుటుంబాలలో తీవ్ర విషాదం మిగిల్చింది కుటుంబ సభ్యులలో రోదనలు అందర్నీ కలచి వేశాయి. సమాచారం అందుకున్న తిమ్మాజిపేట పోలీసులు స్థలానికి చేరుకొని పంచనామ నిర్వహించారు.

మల్లు రవిని సన్మానించిన సీనియర్ నేతలు

నవతెలంగాణ-ఆమనగల్



టీపీసీసీ ఉపాధ్యక్షులు డాక్టర్ మల్లు రవిని మాజీ సర్పంచ్ గుర్రం కేశవులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ డైరెక్టర్ వస్పుల జంగయ్య తదితరులు ఘనంగా సన్మానించారు. ఆదివారం ఢిల్లీలో తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధిగా డాక్టర్ మల్లు రవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా మర్యాద పూర్వకంగా ఆయనను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించినట్టు వారు తెలిపారు. గుర్రం కేశవులు, వస్పుల జంగయ్య తో పాటు మల్లు రవిని సన్మానించిన వారిలో స్వర్ణకార సంఘం అధ్యక్షులు కాసోజు రాము చారి (గోల్డ్ రాము) మేడిగడ్డ తాండా నాయక్ రవీందర్ నాయక్ తదితరులు ఉన్నారు.



గుట్టలు, క్వారీలపై పూర్తి హక్కులు వడ్డెర వృత్తిదారులకు కల్పించాలి

- వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లపు విగ్నేష్
- క్యాలెండర్ ఆవిష్కరించిన నాయకులు

నవతెలంగాణ-కందుకూరు

గుట్టలు, క్వారీలపై వడ్డెర వృత్తిదారులకే పూర్తి హక్కులు కల్పించాలని వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లపు విగ్నేష్ అన్నారు. కందుకూరు మండలం మీరాఖాన్ పేట గుట్టలపై వడ్డెర వృత్తిదారులతో కలిసి ఆ సంఘం క్యాలెండర్‌ను ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వడ్డెర వృత్తిదారులకు క్వారీలపై గుట్టలపై పూర్తి హక్కులు ఇవ్వాలని అన్నారు. క్వారీలన్నీ, ప్రయివేటు వ్యక్తుల చేతులలోకి పోయి వడ్డెర వృత్తిదారుల బతుకులు రోడ్డు మీద పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. వడ్డెర వృత్తిదారుల సొసైటీలకు రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 50 ఏండ్లు నిండిన వడ్డెర వృత్తిదారులకు పించన్ ఇవ్వాలని కోరారు. వడ్డెర ఫెడరేషన్‌కు చైర్మన్‌ను నియమించి, నిధులు కేటాయించాలని కోరారు. భీమా సౌకర్యం కల్పించాలని, అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు, ఇండ్లు, ఇండ్లస్థలాలు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో వడ్డెర వృత్తిదారుల సంఘం జిల్లా నాయకులు దేరంగుల విష్ణు, దేరంగుల శ్రీనివాస్, నాయకులు వరికుప్పల వెంకటయ్య, వరికుప్పల లక్ష్మయ్య, రేపని దేవయ్య, గండికోట శ్రీనివాస్, వరికుప్పల నరసింహ, వరికుప్పల రాజు, దేరంగుల రాంచెంద్రి, దేరంగుల కృష్ణ, గండికోట బుచ్చయ్య, రేపని జంగయ్య, వరికుప్పల విజేందర్, వరికుప్పల అంజయ్య, వేముల శ్రీ శైలం, గండికోట ఎల్లయ్య పాల్గొన్నారు.



నూతన ఇంటి నిర్మాణానికి సామాగ్రి అందజేత

నవతెలంగాణ-తలకొండపల్లి

మండల కేంద్రానికి చెందిన నూకం నరసింహ ఇంటి ఫినిషింగ్ నిర్మాణం కోసం ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మన్, జడ్పీటీసీ ఉప్పల వెంకటేశ్ తన ట్రస్టు ద్వారా సామాగ్రి ఇప్పించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీకి కృతజ్ఞతలు తెలిబీపారు. కార్యక్రమంలో ఈశ్వర్, రవికుమార్, దశరథ, వెంకటేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



ఆర్టీసీ బస్సు బైక్ ఢీ ఇద్దరికీ స్వల్ప గాయాలు

నవతెలంగాణ-కొత్తూరు

ఆర్టీసీ బస్సు బైక్ ఢీకొన్న ఘటనలో ఇద్దరికి సల్ప గాయాలైన సంఘటన ఆదివారం కొత్తూరు వై జంక్షన్‌లో జరిగింది. పోలీసులు స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం హైదరాబాద్ నుంచి మహబూబ్‌నగర్ వైపుకు వెళుతున్న ఆర్టీసీ బస్సు టీఎస్ 07 యుూజే1900 బస్సు ను కొత్తూరు వై జంక్షన్ వద్ద బైక్ రోడ్డుపై వ్యతిరేక దిశలో వెళ్తూ ఆర్టీసీ బస్సును బలంగా ఢీ కొట్టింది. దీంతో బైక్ పై వెళుతున్న మహేశ్వరం మండలం మాణిక్యమ్మగూడ గ్రామానికి చెందిన ఎం శంకరయ్య (50) ఏం బాలయ్య (55) లకు గాయాలయ్యాయి. ఇద్దరిని శంషాబాద్‌లోని లిమ్స్ ఆస్పత్రికి తరలించగా స్వల్ప గాయాలైన నేపథ్యంలో చికిత్స అందించి ఇంటికి పంపించారు. ఆర్టీసీ బస్సు డ్రైవర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.



అంత్యక్రియలో పాల్గొన్న కేఎస్ఆర్ ట్రస్టు చైర్మన్

నవతెలంగాణ-దోమ



మండల పరిధిలోని మోత్కూర్ గ్రామంలోని కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎడ్ల చెన్నయ్య చిన్న కుమారుడైన వినోద్ శనివారం సాయంత్రం మృతిచెందాడు. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు కేఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శరత్ కుమార్ రెడ్డి బాధిత కుఓటుంబాన్ని పరామర్శించి మృతదేహాన్ని పూలమాల వేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కేశవులు, రామకృష్ణ ధనేశ్వర్, ఆనంద్, లింగయ్య, ఇంద్రసేన్, కండక్టర్ మల్లయ్య, నర్సింలు, రవి కుమార్, బాలరాజ్, దోమ నర్సింలు, వెంకటయ్య, లక్ష్మణ్, కుటుంబ సభ్యులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో వ్యాయామ ఉపాధ్యాయుల కొరత



- క్రీడా మైదానాలు కరువు
- ఆటలకు దూరమవుతున్న విద్యార్థులు
- నిరుపయోగంగా తెలంగాణ గ్రామీణ క్రీడా మైదానాలు

నవతెలంగాణ-కొత్తూరు

ప్రభుత్వ పాఠశాలల్లో వ్యాయామ ఉపాధ్యాయులు లేకపోవడంతో విద్యార్థులు క్రీడలకు దూరమవుతున్నారు. పాఠశాలల్లో ఆటలు అటకెక్కుతున్నాయి. ప్రభుత్వ పాఠశాలలో క్రీడామైదానాలు కరువయ్యాయి. మైదానాలతోపాటు వ్యాయామ ఉపాధ్యాయుల కొరత కూడా ఉండటంతో విద్యార్థులు ఆటలకు దూరమవుతున్నారు. పాఠశాలల్లో క్రీడలు లేకపోవడంతో వారు నిత్యం పుస్తకాలతో కుస్తీ పడుతున్నారు. ఆటలాడే ఆసక్తి ఉన్న విద్యార్థులకు ఆటలు ఆడిపించే వారు కరువయ్యారు. ఒకప్పుడు ప్రభుత్వ పాఠశాలలో రోజు సాయంత్రం గంట సేపు విద్యార్థులను క్రీడలను ఆడించేందుకు వాయమ ఉపాధ్యాయున్ని నియమించేవారు. ప్రతి తరగతికి రోజు ఒక పిరియడ్‌ను ఆటలకు కేటాయించేవారు. గతంలో జరిగిన అనేక క్రీడల పోటీల్లో విద్యార్థులు ప్రతిభ కనబరిచి బహుమతులు గెలుపొందిన సందర్భాలు ఉన్నాయి. కానీ ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలలో ఆ పరిస్థితి లేకుండా పోయింది. దీంతో విద్యార్థులు చిన్న వయసులోనే ఆటలకు దూరమవుతున్నారు. నిత్యం పుస్తకాలతో కుస్తీ పడుతుండడంతో ఒత్తిడికి గురై విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్న ఘటనలు చూస్తూనే ఉన్నాం. అతిగతి లేని మైదానాలతో క్రీడలకు భావిక్రీడాకారులు దూరమవుతున్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు క్రీడలు అందని ద్రాక్షల మిగిలిపోతున్నాయి. వ్యాయామ ఉపాధ్యాయుల భర్తీ పట్ల ప్రభుత్వాలు దృష్టి సారించాలని పలువురు అభిప్రాయపడుతున్నారు. మండలంలో ఉన్నత పాఠశాలలు 5 ప్రాథమికోన్నత పాఠశాలలు 4 ప్రాథమిక పాఠశాలలు 24 కస్తూర్బా బాలికల పాఠశాల ఒకటి కలవు. ఉన్నత పాఠశాలలైన ఇముల్ నర్వా, పెంజర్ల గ్రామాలలో మాత్రమే వ్యాయామ ఉపాధ్యాయులు ఉన్నారు. కొత్తూరు ఉన్నత పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయునికి రోడ్డు ప్రమాదం జరగడంతో డిప్యూటేషన్ పై మరొక పాఠశాలలో పనిచేస్తున్నారు. పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయులు లేకపోవడంతో చిన్న వయసులోనే పిల్లలు ఆటలకు దూరమవుతున్నారు. వెంటనే వ్యాయామ ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసే విధంగా నూతన ప్రభుత్వం ముందుకు వెళ్తుందని ప్రజలు ఆశిస్తున్నారు.

నిరుపయోగంగా తెలంగాణ గ్రామీణ క్రీడా ప్రాంగణాలు

తెలంగాణ ప్రభుత్వం అట్టహాసంగా ప్రారంభించిన తెలంగాణ క్రీడా ప్రాంగణాలు సదుపాయాలకు నోచుకోవడం లేదు. క్రీడా ప్రాంగణాలను ఊరు చివరన నిర్మించడం, చదును లేకపోవడం పిచ్చి మొక్కలు పెరిగి ఆటలు ఆడేందుకు అనువుగా లేవు. ప్రతి గ్రామంలో కనీసం ఎకరం భూమిలో తెలంగాణ గ్రామీణ క్రీడ మైదానాలను ఏర్పాటు చేసి సదుపాయాలు కల్పించలేకపోయారు. దీంతో గ్రామీణ క్రీడా ప్రాంగణాలు అలంకారప్రాయంగా దర్శనమిస్తున్నాయి. గ్రామీణ క్రీడాకారులు తమలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించలేకపోతున్నారు. క్రీడా ప్రాంగణాలను అభివృద్ధి చేసి ఆ ఆటలు ఆడేందుకు వీలుగా సిద్ధం చేయాలని గ్రామాల్లో యువకులు కోరుతున్నారు.

ఉపాధ్యాయులను కేటాయించాలి



విద్య అనేది కేవలం చదవడం రాయడం మాత్రమే కాదు. సర్వతో ముఖాభివృద్ధికి దోహద పడుతుంది. విద్యార్థులు శారీరకంగా ఆరోగ్యంగా ఉండడానికి పాఠశాలలు దోహదపడాలి. ప్రతి విద్యార్థి శారీరకంగా ఎదుగుదల కోసం ఆటల పోటీలు తప్పనిసరి. ఉన్నత పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయులు ఉన్నట్లయితే క్రమబద్ధంగా శిక్షణాయితంగా ఆటలు నేర్పించే అవకాశం ఉంటుంది. ఆటలతోనే పిల్లలకు శారీరక వికాసంతో పాటు మానసిక వికాసం కలుగుతుంది. ప్రతి పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుని తప్పక నియమించాలి.

జీ.కృష్ణారెడ్డి, మండల విద్యాధికారి, కొత్తూరు

వ్యాయామ పోస్టులు వెంటనే భర్తీ చేయాలి



2015 వ సంవత్సరంలో వ్యాయామ ఉపాధ్యాయ శిక్షణ పూర్తి చేసి ప్రభుత్వం నుండి సర్టిఫికెట్ పొందాను. బిపెడ్ పూర్తి చేసి ఎనిమిది సంవత్సరాలు కావస్తున్న నేటికీ ఉద్యోగం రాలేదు. 2017లో గురుకుల వ్యాయామ ఉపాధ్యాయ పరీక్ష రాసిన నేటికీ ఫలితాలు వెలువడలేదు. 2018లో తిరిగి పోటీ పరీక్షల్లో పాల్గొన్న కేవలం రెండు, మూడు పోస్టులే ఉండటంతో ఉద్యోగం పొందలేక పోయాను. ఎన్నికల ముందు నోటిఫికేషన్ వచ్చినప్పటికీ ఎలక్షన్ కోడ్ రావడంతో పరీక్ష నిర్వహించలేదు. అందులో కూడా కేవలం వ్యాయామ ఉపాధ్యాయ పోస్టులు 6 మాత్రమే ఉన్నాయి. వెంటనే వ్యాయామ ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసి మమ్మల్ని ప్రభుత్వం ఆదుకోవాలి.

వాయిస్ బీ.ఎర్ర శ్రీనివాస్, నిరుద్యోగి

వయ్యారిభామ విత్తనం రైతన్న నష్టం

- వయ్యారిభామతో పంటల దిగుబడికి నష్టం



నవతెలంగాణ -తాడూరు

వయ్యారిభామకి అనేక పేర్లు ఉన్నాయి క్యారెట్ ఆకుల గడ్డి/పార్తెనియం ముక్కుపుడక వనం ఈ మొక్క యొక్క పువ్వులు ముక్కుపుడక వలే ఉన్నందున్న ముక్కుపుడకవనం అని రైతులు రకరకాలుగా పిల్చుకుంటారు ఈ మొక్క తేలిక సామర్థ్యం కలిగి గాలి ద్వారా వేగంగా వ్యాపించడం పలు రకాల ఫైర్లని ఆశించి పంట నష్టానికి ప్రత్యక్ష కారణంగా ఉంటుంది పంటలకు, పశువులకే కాకుండా మానవాళి పైన ఈ కలుపు ప్రభావం ఎక్కువే పలు రకాల చర్మ సంబంధ వ్యాధులు ఎలర్జీ, ఆస్తమా లకు కారణ భూతంగా నిలుస్తోంది ఇంతటి మహమ్మారి అయినా ఈ మొక్క పత్తి మిర్చి మొక్కజొన్న పంటల దిగుబడికి తీవ్ర నష్టం కలిగిస్తుంది అయినా ఈ మొక్కను నివారించాలంటే రైతులు ఒక్కొక్కరిగా కాకుండా సామూహిక సమగ్ర కలుపు నివారణకు చేపట్టాల్సి ఉంటుంది భారతదేశానికి ఈ వయ్యారిభామ విత్తనం గోధుమలు దిగుమతి చేసుకున్నప్పుడు మన దేశానికి ఈ కలుపు మొక్క పరిచయం అయింది ఈ విత్తనం 30 నుంచి 40 రోజుల్లో పూతకి రావడం జరుగుతుంది ఒక్క మొక్క 5000 నుంచి ఒక లక్ష వరకు విత్తనాలు ఉత్పత్తి జరుగుతుంది. ఈ విత్తనాల యొక్క బరువు చాలా తక్కువ ఉన్నందున ఈ విత్తనం గాలి ద్వారా వ్యాప్తి చెందుతుంది గాలిలో తేమ శాతం ఎక్కువ ఉన్నప్పుడు ఈ విత్తనాలు మొలకెత్తి శ్వాస కి సంబంధిత వ్యాధులైన ఆస్తమా, ఎలర్జీ మరియు చర్మం కు సంబంధించిన వ్యాధులు దెర్మేష టిస్ నీ కలియ చేస్తుంది. పశువులు ఈ వయ్యారి భామ గడ్డిని మేసినప్పుడు పాలు ఉత్పత్తి తగ్గుతుంది మరియు వాటికి కూడా చర్మం సంబంధించిన వ్యాధులు రావడం జరుగుతుంది. రైతు తన సొంత పొలంలో దీని నివారించుకోవాలంటే అది పూత కి రాకముందే పొలం నుంచి తొలగించాలి. లేదంటే పూత సమయం లో రసాయన మందులు అట్రాజిన లేదా 2-4 అనే మందుని పిచికారి చేసుకుంటే దీని నివారించుకోవచ్చు.

వయ్యారిభామ కలుపు వల్ల విపరీతంగా ఖర్చు



నాలుగు ఎకరాల పత్తి పంట వేశాము వయ్యారిభామ కలుపు వలన విపరీతంగా ఖర్చు చేయడం జరుగుతుంది కలుపు తీసే కొద్ది మళ్లీ మళ్లీ వస్తుంది కూలీల ఖర్చులు ఒక్కరికి 370 రూపాయలు ఖర్చు చేయవలసి వస్తుంది ఈ వయ్యారి భామ వలన పంట దిగుబడి చాలా తగ్గింది ఈ కలుపు మొక్కను నివారించడానికి ఒక్కొక్క గ్రామాన్ని యూనిట్ గా తీసుకొని సామూహికంగా వ్యవసాయ అధికారులు సూచనలతో నివారించడానికి పిచికారి చేయడానికి వ్యవసాయ అధికారులు సహాయపడాలని రైతులకు ఖర్చులు తగ్గించాలని రైతులకు తగు సలహాలు సూచనలు ఇవ్వాలని కోరుచున్నాడు.

వెన్నుపోతుల కాశన్న,
వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు

పిచికారి చేసుకుంటే ఈ కలుపుతగ్గుతుంది



సామూహికంగా ఈ వయ్యారి భామ గడ్డిని బీడు భూములు ఇండ్ల పక్కల రోడ్డు పక్కన విపరీతంగా పెరుగుతాయి మొక్కలు నివారించుకోవాలంటే ఉప్పు నీళ్లు ఈ కలుపు మీద పిచికారి చేసుకుంటే ఈ కలుపు అన్నది తగ్గుతుంది

ఏవో సాయి రమేష్

మళ్లీ మళ్లీ పుట్టుకు వస్తుంది



నేను నాలుగు ఎకరాల మిర్చి పంట వేశాను ఈ వయ్యారి భామ అలం నెలకు రెండుసార్లు కల్పించిన మళ్లీ మళ్లీ పుట్టుకు వస్తుంది ఈ వయ్యారి భామ వలన నా యొక్క పంట దిగుబడి చాలా తగ్గింది ఈ కలుపు మొక్కలు పెరగకుండా మందులు వాడిన తర్వాత మళ్లీ మొలకెత్తడం జరుగుతుంది దీనికి పరిష్కారం చూపెట్టాలి

ఎర్రోళ్ల ఫకీరయ్య



శివ దీక్ష చేపట్టిన స్వాములు

నవతెలంగాణ-చౌడాపూర్

కుల్కచర్ల మండల పరిధిలోని బండవెల్కిచర్ల గ్రామ శివారులోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఏకశిలా పర్వతంపై కొలువై ఉన్న పాంబండ శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో చౌడాపూర్ మండలం విఠలాపూర్ గ్రామానికి చెందిన పలువురు శివస్వామి దీక్షను చేపట్టారు. అర్చకులు పాండు శర్మ, గురుస్వాములు మల్లేష్, నర్సింహ ఆధ్వర్యంలో రుద్రాక్ష మాలలకు ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించారు. అనంతరం స్వాములు దీక్షను ప్రారంభించారు. కార్యక్రమంలో శివ స్వాములు రవి, బాల్ రాజ్, జంగయ్య, రమేష్, సాయి, గోపాల్, స్వాములు పాల్గొన్నారు.

పుప్పాలగూడలో మల్లన్న జాతర ఉత్సవాలు

మైలార్దేవ్పల్లి కార్పొరేటర్ తోకల శ్రీనివాసరెడ్డి

నవతెలంగాణ-గండిపేట్

గండిపేట్ మండల్ మణికొండ మున్సిపాలిటీలోని పుపాల్‌గూడలో మల్లన్న జాతర ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఆదివారం రాజేంద్రనగర్‌లోని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి ముఖ్యులుగా పాల్గొన్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులతో కలిసి మొక్కలు చెల్లించుకున్నారు. గొల్ల కురువ యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. డప్పు దరువులు ఊరేగింపు బోనాలతో స్వామివారికి మొక్కులు చెల్లించారు. కుంకుమ ఒడిబియ్యం పట్టు వస్త్రాలతో మల్లన్న స్వామికి కళ్యాణం నిర్వహించారు. అగ్ని గుండాలు ఊరేగింపు శివసత్తులు పూనకాలతో మల్లన్న ఒగ్గు కథ ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో స్థానిక నాయకులు ప్రజాప్రతినిధులు అఖిలపక్ష నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మిషన్ భగీరథ కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలి



- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు పెండ్యాల బ్రహ్మయ్య
- ఫిబ్రవరి 16న జరిగే గ్రామీణ బంద్‌పై కరపత్రాల పంపిణీ

నవతెలంగాణ-యాచారం

మిషన్ భగీరథ కాంట్రాక్ట్ కార్మికులకు పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు పెండ్యాల బ్రహ్మయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం యాచారం మండల పరిధిలోని గున్‌గల్‌లో ఉన్న రిజర్వాయర్‌లో పల్నాటి యాదగిరి అధ్యక్షతన కార్మికులతో సమావేశం జరిగింది. అనంతరం ఫిబ్రవరి16న జరిగే గ్రామీణ భారత్ బంద్ కరపత్రాలు పంపిణీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా పనిచేస్తున్న మిషన్ భగీరథ కాంట్రాక్టు కార్మికులందరికీ ఉద్యోగ భద్రత, పిఎఫ్, ఈఎస్ఐ, గుర్తింపు కార్డులు, బోనస్ సౌకర్యం ఇతర వెసులుబాటును కల్పించాలని కోరారు. కార్మికులందరికీ ఫోను, పెట్రోలు అలవెన్సులు చెల్లించాలని తెలిపారు. కార్మిక చట్టాల రక్షణ కోసం ఫిబ్రవరి 16వ తేదీన జరిగే దేశవ్యాప్త గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయాలని కార్మికులకు తెలియజేశారు. కేంద్రంలో ప్రభుత్వం ప్రధాని నరేంద్రమోడీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను కార్మికులంతా ఐక్యతతో తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఇప్పటికే మోడీ విధానాలతో కార్మిక సంక్షేమాన్ని విస్మరించి కార్పొరేట్ శక్తులకు కొమ్ము కాస్తుందని ఆయన విమర్శించారు. కార్మికులంతా ఐక్యతతో ఉండి కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను తిప్పి కొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు జోగు రవీందర్, బాలరాజు, కే వెంకటేష్, దేవరకొండ రమేష్, శేఖర్, యాదయ్య, గిరి వెంకటేష్, రామస్వామి, నరేందర్, కుమార్, కృష్ణ, నరసింహ, ఈశ్వర్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.